సంపుటి : 10
సంచిక : 20
శనివారం
17 అక్టోబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

విశ్వం వాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE



Contact For Ads:
7579339999



నామినేషన్ల వేళ పుంగనూరులో టెన్షన్

అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ - నామినేషన్ల ప్రక్రియలో ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో దాడులు

ఎంపీ మిథున్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని దాడి జరిగిందన్న వైసీపీ - పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని అధికార పార్టీపై విపక్షం ఆరోపణ

పుంగనూరు, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పుంగనూరు, రాయచోటిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు పరస్పరం రాళ్లతో దాడులు చేసుకోవడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. అటు రాయచోటిలో వాహనాలకు నిప్పంటించారు. వివరాల్లోకి వెళితే.. వైసీపీ లోక్‌సభా పక్ష నేత, రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి పార్టీ అభ్యర్థులతో కలిసి నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. టీడీపీ కార్యకర్తలు తమ కాన్వాయ్‌ను అడ్డుకుని, నామినేషన్ కేంద్రానికి వెళ్లకుండా నిరోధించే ప్రయత్నం చేశారని వైసీపీ ఆరోపించింది. కర్రలు, ఇనుప రాడ్లతో వాహనాలపై దాడి చేశారని, ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయని తెలిపింది. ఈ ఘర్షణలో కొందరికి గాయాలయ్యాయి. ఈ దాడి తనపై జరిగిన హత్యాయత్నమని వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియను హింసతో మిగతా .. 2లో..

మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ..
ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది : జగన్



అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో దాడి జరిగిందంటూ ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో మిగతా .. 2లో..

ఎంపీ మిథున్‌రెడ్డి వాహనంలోనే రౌడీషీటర్లు..

కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

పుంగనూరు గ్రామీణం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల తొలి రోజే అన్నమయ్య జిల్లా రాయచోటి, పుంగనూరు జిల్లాల్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై కర్నూలు మిగతా .. 2లో..



ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు
పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు • ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ
- ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు • దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం

విజయవాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ ఇంద్ర కీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను వారు సమ ర్పించారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్య మంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతా ధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని అమ్మవారి దర్శనానికి తీసుకువెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు దంపతులుఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రాష్ట్ర ప్రజలందరూ సుఖి క్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మిగతా .. 2లో..



సాయికృష్ణ కేసులో కీలక పరిణామం..
ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు

గాదె సాయికృష్ణ కస్టోడియల్ టార్చర్ కేసు సీబీఐకి బదిలీ

విచారణను సీబీఐకి అప్పగిస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు

బాధితుడి తల్లికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం

రాష్ట్ర పోలీసుల విచారణపై అనుమానాలు వ్యక్తం చేసిన న్యాయస్థానం



విజయవాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ కస్టోడియల్ టార్చర్ కేసులో ఏపీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి బదిలీ చేస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక బాధితుడి తల్లికి నాలుగు వారాల్లోగా రూ.25 లక్షల పరిహారం చెల్లిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. కొన్ని నాన్-బెయిలబుల్ వారెంట్ల కేసులో 25 ఏళ్ల సాయికృష్ణను 2026 మే నెలలో మార్కాపురం సమీపంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విజయవాడలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే, అతడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకపోగా, ఆ తర్వాత అతని ఆచూకీ గల్లంతైంది. దీంతో సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరిపి, మే 6 నుంచి 8 మధ్య కస్టడీలో మిగతా .. 2లో..

ఇది కాలం తెచ్చిన కరువు కాదు..
కాంగ్రెస్ తెచ్చిన కరువు


కేటీఆర్ తీవ్ర ధ్వజం!



హైదరాబాద్, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తీవ్రమవుతున్న నీటి ఎద్దడికి కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనమే మూల కార ణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఈ మేరకు సామా జిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించిన ఆయన, ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ పాలకులు కావాలని తెచ్చిన కృత్రిమ కరువని మిగతా .. 2లో..

వీలైనంత త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆశాభావం!



అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : భారత్, అమెరికాల నడుమ ఎంతో కాలంగా నానుతున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అతి త్వరలోనే ఖరారు కానుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. రెండు దేశాల మధ్య పలు విడతలుగా సుదీర్ఘ చర్చలు సాగినప్పటికీ ఇప్పటివరకు ఒప్పందం కొలిక్కి రాలేదు. అయితే అంతర్జాతీయ వాణిజ్య వాతావరణంతో పాటు ఇరుదేశాల ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా ఈ డీల్‌ను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేశామని వెల్లడించారు. బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాలలో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ వివరాలను మీడియాకు వివరించారు. ప్రస్తుతం అమెరికాతో సంప్రదింపులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని, ఒప్పందానికి సంబంధించిన తొలి దశ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. ప్రస్తుతం ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చట్టపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) మిగతా .. 2లో..

అతి త్వరలోనే భారత్-అమెరికా
వాణిజ్య ఒప్పందం

వెల్లడించిన యుఎస్ రాయబారి సర్జియో గోర్!



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : భారత్, అమెరికా దేశాల నడుమ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అతి త్వరలోనే ఖరారు కానుందని మన దేశంలో అమెరికా రాయ బారిగా వ్యవహరిస్తున్న సర్జియో గోర్ సంచలన ప్రకటన చేశారు. ఢిల్లీలో గురువారం జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒప్పందానికి సం బంధించి ప్రధానమైన కీలక అంశాలపై ఢిల్లీ, వాషింగ్టన్ వర్గాల మధ్య చర్చలు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగతా .. 2లో..

బంగ్లాదేశ్ లాంటి
'పాలనా మార్పు' కావాలంట..

విపక్షాలకు రాజ్‌నాథ్ తీవ్ర కౌంటర్!



ఉత్తరప్రదేశ్, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : దేశంలో అలజడులు, గుందరగోళం సృష్టించడా నికి ప్రజాస్వామ్యం ఎవరికీ లైసెన్స్ ఇవ్వదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. యువతలో నిర సన జ్వాలలను రగుల్చుతూ విపక్షాలు తీవ్ర అరాచకాన్ని సృష్టిస్తున్నాయని మిగతా .. 2లో..

మద్యం సీసాలు పెట్టి అరెస్ట్ చేశారు..
ఇది పోలీసుల నాటకం

మాజీ మంత్రి అంబటి రాంబాబు



గుంటూరు, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని అధికార కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని కుట్రలకు పాల్పడుతోందని వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

నామినేషన్ల వేళ పుంగనూరులో టెన్షన్...

అడ్డుకునేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఘటన జరిగినప్పుడు అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, తమ అభ్యర్థులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించింది. ఈ ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించాలని డిమాండ్ చేసింది. బాధ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, అభ్యర్థులకు భద్రత కల్పించి ప్రశాంతంగా నామినేషన్లు వేసేలా చూడాలని కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రాంతంలో నెలకొన్న రాజకీయ వైరం ఈ ఘర్షణతో మరోసారి బయటపడింది.

ఎంపీ మిథున్‌రెడ్డి వాహనంలోనే రౌడీషీటర్లు..

రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి పోలీసుశాఖ తరఫున సూచనలు చేసినా ఆయన పట్టించుకోకుండా దూకుడుగా వ్యవహరించారని చెప్పారు. శుక్రవారం ఆయన పుంగనూరు, రాయచోటిల్లో మీడియాతో మాట్లాడారు. 'పుంగనూరు నామినేషన్ల స్వీకరణ కేంద్రంలోకి ఎంపీ మిథున్‌రెడ్డి కాన్వాయ్ దూసుకొచ్చి, లోపలున్న తెదేపా నాయకులను ఢీకొట్టిందని పేర్కొన్నారు. ఎంపీ కాన్వాయ్ ఉదయం 9 గంటలకు పుంగనూరుకు చేరుకుంది. 10 గంటలకు తెదేపా వర్గాలు దాన్ని అడ్డుకునేందుకు యత్నించాయి. దీంతో కాన్వాయ్‌ను నేరుగా నామినేషన్ కేంద్రం గేట్లను ఢీకొట్టి లోపలికి తీసుకువెళ్లారు. ఎంపీ కాన్వాయ్ వాహనాల్లో ఉన్న రౌడీషీటర్లు కె.సాయికుమార్‌రెడ్డి, కె.జస్వంత్, షేక్ ఇస్మాయిల్, పుట్టా వంశీకృష్ణ తదితరులు మారణాయుధాలతో దాడులకు తెగబడ్డారు. రాళ్లదాడి, ఘర్షణలు జరగడంతో పోలీసులు ప్రయత్నించినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో డీఎస్పీ ప్రసాద్ గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు చేశారు. ఎస్పీ ధీరజ్ ఎంపీని వాహనంలో ఎక్కించుకుని సురక్షితంగా పుంగనూరు పట్టణం దాటించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో కారు ఢీకొట్టడంతో కిందపడి గాయపడిన సొహైల్ బాషా, మధు రాయల్, పెద్ద మోహన్ నాయుడు, డీఎస్పీ ప్రసాద్ తదితరుల ఫిర్యాదుతో మూడు కేసులు నమోదు చేశాం. మొత్తం 13 మంది తెదేపా కార్యకర్తలు గాయపడ్డారు. వైకాపా వారు ఎవరైనా గాయపడి ఫిర్యాదు చేస్తే ఆ కేసులూ తీసుకుంటాం. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు రాయచోటి, పుంగనూరు ప్రాంతాల్లో ఊరేగింపులు, ప్రదర్శనల నిర్వహణకు అనుమతి లేదు' అని డీఐజీ చెప్పారు. రాయచోటి ఘటనలో 200 మందిపై కేసులు: రాయచోటి పట్టణంలో శుక్రవారం జరిగిన తెదేపా, వైకాపా కార్యకర్తల పరస్పర దాడుల ఘటనపై ఇరు పార్టీల ఫిర్యాదు మేరకు 200 మందిపై కేసులు నమోదు చేశామని డీఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. వీరిలో వైకాపా, తెదేపాలకు చెందిన చెరో 100 మంది ఉన్నారన్నారు. కార్లకు నిప్పు పెట్టి, ధ్వంసం చేసిన కేసులు నమోదు చేశామన్నారు. గొడవను అదుపు చేసేందుకు వెళ్లిన ట్రాఫిక్ సీఐ వాహనంపై దాడి చేసి, తనను గాయపరిచారని కానిస్టేబుల్ పెంచలయ్య ఇచ్చిన ఫిర్యాదుతో మరో కేసు పెట్టామన్నారు.

మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ..

ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది : జగన్

వ్యతిరేకత పెరగడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటువంటి దాడులను ప్రోత్సహిస్తూ పాలిస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేసేందుకు వెళుతున్న వైసీపీ అభ్యర్థులను, నాయకులను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని, చంద్రబాబుకు హింస కొత్తేమీ కాదని జగన్ విమర్శించారు. పార్టీ లోక్‌సభాపక్ష నేతకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితి నెలకొందన్నారు. ఓటమి భయంతోనే అధికార కూటమి దాడులకు దిగుతోందని, స్వేచ్ఛగా ఎన్నికలు జరిపే ఉద్దేశం వారికి లేదని ఆరోపించారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలోనే ఎన్నికలు సజావుగా సాధ్యమవుతాయని జగన్ స్పష్టం చేశారు. మరోవైపు, మిథున్ రెడ్డితో జగన్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి కాన్వాయ్‌ను టీడీపీ కార్యకర్తలు అడ్డుకుని రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారని వైసీపీ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయని, మిథున్ రెడ్డి భద్రతా సిబ్బందికి గాయాలైనట్టు వైసీపీ వర్గాలు ఆరోపించాయి. అనంతరం అధికారులు ఆయన్ను నామినేషన్ కేంద్రంలోని ఒక ప్రత్యేక గదికి తరలించారు. ఈ దాడి సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని వైసీపీ ఆరోపించింది.

మద్యం సీసాలు పెట్టి అరెస్ట్ చేశారు..

ఇది పోలీసుల నాటకం

చేశారు. దాచేపల్లి నగర పంచాయతీ వైసీపీ అభ్యర్థి కొప్పుల రవికుమార్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ మద్యం అక్రమంగా నిల్వ ఉంచారనే నెపంతో పోలీసులు సోదాలు చేసి, వారే మద్యం సీసాలు పెట్టి నాటకీయంగా రవికుమార్‌ను అరెస్ట్ చేశారని అంబటి ఆరోపించారు. రవికుమార్ పోటీలో ఉంటే అధికార కూటమికి ఎందుకంత భయమని ఆయన ప్రశ్నించారు. తప్పుడు కేసులు పెట్టి, ఎన్నికలను ఏకగ్రీవం చేసుకోవడానికే ఈ అరెస్ట్ చేశారని విమర్శించారు. రవికుమార్ ఆర్థికంగా బలమైన కుటుంబానికి చెందినవారని, ఆయన తండ్రి సాంబయ్య గతంలో చైర్మన్‌గా పనిచేశారని గుర్తుచేశారు. వైసీపీ అభ్యర్థులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని అంబటి మండిపడ్డారు. నామినేషన్లకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదే ప్రభుత్వం శాశ్వతంగా ఉండదని, పోలీసుల తీరు సరికాదని హెచ్చరించారు. రక్షించాల్సిన వారే భక్షించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే రవికుమార్‌ను విడుదల చేసి, స్వేచ్ఛగా పోటీ చేసే అవకాశం కల్పించాలని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

అతి త్వరలోనే భారత్-అమెరికా

వాణిజ్య ఒప్పందం

అత్యంత వేగంగా సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో త్వరలోనే భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో సర్జియో గోర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం తొలి దశ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, ప్రస్తుతం దానికి సంబంధించిన లీగల్ డ్రాఫ్టింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీలోని ఒక కార్యక్రమంలో స్పష్టం చేశారు. దీనితో పాటు యూరోపియన్ యూనియన్‌తో డిసెంబరులో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదుర్చుకుంటామని, అది వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక ప్రగతికి ఊతమిస్తాయని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, గత అనుభవాలను బట్టి విదేశీ కంపెనీల స్వార్థ ప్రయోజనాలకు మన మార్కెట్లను బలివ్వకూడదు. భారతీయ రైతులకు, స్థానిక చిన్న పరిశ్రమలకు పూర్తి రక్షణ కల్పిస్తూ, మన దేశ సార్వభౌమాధికారానికి ఎక్కడా భంగం కలగకుండా ఉంటేనే ఈ ఒప్పందాలకు అసలైన విలువ దక్కుతుంది!

వీలైనంత త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

పనులు వేగంగా జరుగుతున్నాయని, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పినట్లుగానే త్వరలోనే ఇరుదేశాల ప్రతినిధులు దీనిపై అధికారికంగా సంతకాలు చేయనున్నారని స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పలు రకాల అనిశ్చితులు చోటుచేసుకుంటున్నప్పటికీ, భారత్ మాత్రం బలంగా ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తోందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కోవిడ్ మహమ్మారి అనంతరం గత నాలుగు ఐదేళ్లలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, సమ్మిళిత అభివృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠిన ఆర్థిక క్రమశిక్షణే ఈ రికార్డు వృద్ధికి కారణమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు దేశ ప్రగతికి మేలు చేస్తాయని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, కేవలం ఒప్పందాల వేగంపై దృష్టి పెట్టడం సరికాదు. ప్రపంచ దిగ్గజ దేశమైన అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి మన దేశీయ రైతాంగం, చిన్న తరహా పరిశ్రమల ప్రయోజనాలను బలిపెట్టకుండా, భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేలా ఈ డీల్ ఉంటేనే మన ఆర్థిక రంగానికి అసలైన రక్షణ దక్కుతుంది!

కాంగ్రెస్ తెచ్చిన కరువు

తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు ఏకంగా 750 టీఎంసీలకు పైగా గోదావరి జలాలను, అలాగే 250 టీఎంసీలకు పైగా కృష్ణా నీటిని దిగువకు వదిలేశారంటే ప్రభుత్వ అలసత్వం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని ధ్వజమెత్తారు. గోదావరి నదిలో సమృద్ధిగా ఉన్న పారే నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకునే అపారమైన అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. కన్నెపల్లి, దేవాదుల వద్ద పంపులను క్రమబద్ధంగా నడిపి గోదావరిపై ఉన్న ప్రాజెక్టులు, చెరువులను నింపే అవకాశం ఉన్నా పక్కన పడేశారన్నారు. ఇంకోవైపు పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల మోటార్లను ఆన్ చేయకుండా కృష్ణా జలాలను కూడా సముద్రంలోకి వృథాగా పోనిచ్చారని నిరసన వ్యక్తం చేశారు. ఎల్నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షపాతం తగ్గుతుందని మార్చి నెల నుంచే వాతావరణ నిపుణులు ఘంటాపథంగా హెచ్చరించినప్పటికీ, కాంగ్రెస్ సర్కార్ ఏమాత్రం ముందస్తు చర్యలు చేపట్టకుండా నిద్రపోయిందని కేటీఆర్ దుయ్యబట్టారు. నీటి నిర్వహణపై కనీస అవగాహన లేకుండా, ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోకుండా ప్రభుత్వం వహించిన తీవ్ర అలసత్వమే నేడు రైతులను, ప్రజలను దాహార్తితో అలమటించేలా చేసింది. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల కోసం నదుల నీటిని సముద్రం పాలు చేస్తూ, పంపులు ఆన్ చేయకుండా రైతాంగాన్ని పండించిన పంటలను ఎండబెట్టేలా చేసిన కాంగ్రెస్ సర్కార్ ద్రోహం క్షమించరానిది; ఇకనైనా మేల్కొని పంపులను తక్షణమే ఆన్ చేసి చివరి ఆయకట్టు దాకా సాగునీరు అందించాలి!

బంగ్లాదేశ్ లాంటి

'పాలనా మార్పు' కావాలంట..

ఆయన మండిపడ్డారు. పొరుగున ఉన్న బంగ్లా దేశ్‌లో జరిగిన తరహాలోనే భారతదేశంలో కూడా వీధి పోరాటాల ద్వారా 'పాలనా మార్పు' (రిజీమ్ చేంజ్) తీసుకురావాలని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుట్ర పన్నుతున్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం కాంగ్రెస్, దాని భాగస్వామ్య పక్షాలు దేశ యువతను పావులుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువశక్తిని రెచ్చగొట్టి వీధుల్లోకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడుతూ బంగ్లాదేశ్ ఘటనల నుంచి స్ఫూర్తి పొందుతున్నామని ప్రకటిస్తూ, ప్రభుత్వాన్ని కూల్చేస్తామని బెదిరించడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. విపక్షాల పోరాటం కేవలం ఎన్నికల వ్యవస్థ, ధరల పెరుగుదల లేదా ప్రజాసమస్యలపై కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చివేసి దేశాన్ని తగలబెట్టడమే వారి ఏకైక అజెండా అని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి, తమ వైఖరిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కాగా, విపక్షాల వైఖరిపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్పందిస్తూ ప్రధాని మోదీ పాత వీడియోను షేర్ చేస్తూ.. ఎన్నికల్లో గందరగోళం సృష్టిస్తే ప్రధాని కాలేరని, ప్రజల హృదయాలను గెలుచుకోవాలని రాహుల్ గాంధీకి కౌంటర్ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం హక్కే అయినప్పటికీ, విదేశీ తరహా తిరుగుబాట్లను ఉదహరిస్తూ దేశంలో అస్థిరత పెంచాలని చూడడం క్షమించరాని నేరం. విపక్షాలు కేవలం అధికారం కోసం యువతను రెచ్చగొట్టి అరాచకాలు సృష్టించడం మాని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల వేదికపైనే తమ బలాన్ని నిరూపించుకోవాలి!

పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను, ఆయన అర్ధాంగి సారెను అమ్మవారికి సమర్పించారు. దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు

జరిగిన చిత్రహింసల వల్లే సాయికృష్ణ మరణించినట్లు నిర్ధారించింది. అక్రమ నిర్బంధం, సీసీటీవీ ఫుటేజ్ డిలీట్ చేయడం, మృతదేహాన్ని రహస్యంగా మాయం చేయడం వంటి ఆరోపణలతో అప్పటి సీఐతో సహా పలువురు పోలీసు సిబ్బందిని అరెస్ట్ చేసి, చార్జిషీట్ కూడా దాఖలు చేశారు. అయితే, రాష్ట్ర పోలీసుల విచారణ నిష్పక్షపాతంగా జరగడం లేదని, కేసును సీబీఐకి అప్పగించాలని సాయికృష్ణ తల్లితో పాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, సమగ్ర దర్యాప్తు అవసరమని భావించి కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ కేసు విచారణను పర్యవేక్షిస్తూ, ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం, సాక్ష్యాలు మాయం కావడంపై ప్రశ్నలు లేవనెత్తడం గమనార్హం.

విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్..

విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ రక్త నిధి కేంద్రం ఏర్పాటును అభినందించిన సీఎం చంద్రబాబు
సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి బృందానికి ప్రత్యేక అభినందనలు
తలసేమియా చిన్నారులకు ఉచిత రక్తం అందించడం గొప్ప మానవీయ సేవ అని కొనియాడారు
విద్యా, వైద్య రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి
ప్రాణ రక్షణే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగాలని ఆకాంక్ష



విజయవాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలపై ప్రశంసల వర్షం కురిపించారు. విజయవాడలో కొత్తగా ఎన్టీఆర్ ట్రస్ట్ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రక్తం అందక ఏ ఒక్క ప్రాణమూ ప్రమాదంలో పడకూడదనే గొప్ప సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన అర్ధాంగి, సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, ఆమె బృందానికి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. "ఒక్కరి రక్తదానం ఆపదలో ఉన్న మరో కుటుంబానికి జీవన ప్రదాత అవుతుంది. ప్రాణాపాయంలో ఉన్నవారికి పునర్జన్మనిస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా రక్తం అందించాలనే నిర్ణయం గొప్ప మానవీయ సేవ అని ఆయన కొనియాడారు. కేవలం బ్లడ్ బ్యాంక్ మాత్రమే కాకుండా, విద్యా, వైద్యం, మహిళా సాధికారత వంటి ఎన్నో రంగాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను చంద్రబాబు గుర్తుచేశారు. 'సంజీవని మొబైల్ క్లినిక్స్' ద్వారా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు చేరవేయడం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ప్రతి సేవలో మానవత్వం, ప్రతి ప్రయత్నంలో ప్రాణ రక్షణే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తన సేవలను మరింతగా విస్తరించి, ఎంతో మందికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

చంద్రబాబు, నారా లోకేశ్ ప్రోద్బలంతోనే దాడి జరిగింది : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరులో నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత - ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి జరిగిందన్న పెద్దిరెడ్డి
మిథున్ రెడ్డికి ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని స్పష్టీకరణ

రాజంపేట, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక ఎన్నికల నామినేషన్ల తొలిరోజే పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య చెలరేగిన ఘర్షణ హింసాత్మకంగా మారింది. ఈ క్రమంలో రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి జరిగిందంటూ ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు వైసీపీ అభ్యర్థులు వెళుతుండగా ఘర్షణ జరిగింది. బసవరాజ జూనియర్ కాలేజీ సమీపంలో టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమిగూడి వైసీపీ శ్రేణులను అడ్డుకున్నారని, ఆ తర్వాత ఎంపీ మిథున్



రెడ్డి కాన్వాయ్‌పై రాళ్లు, కర్రలతో దాడి చేశారని వైసీపీ నేతలు ఆరోపించారు. ఈ దాడిలో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రోద్బలంతోనే పథకం ప్రకారం ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని, పోలీసులు టీడీపీ కార్యకర్తలతో కుమ్మక్కై తమ అభ్యర్థులను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మిథున్ రెడ్డికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ఘర్షణలతో పుంగనూరులో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

పుంగనూరులో దాడుల వెనుక కుట్రకు నేనే ప్రత్యక్ష సాక్షిని : రామచంద్రయాదవ్



అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : చిత్తూరు జిల్లా పుంగనూరులో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన దాడుల వెనుక వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కుట్ర ఉందని బీసీవై (దీజ్) పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ దాడులకు పూర్తి బాధ్యత వారిదేనని, ఎంపీ మిథున్‌రెడ్డి కుట్రకు తానే ప్రత్యక్ష సాక్షినని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షలో ఉన్న తాను రాత్రి పన్నెండు గంటల సమయంలో మేడపైకి వెళ్లగా, పక్కనే ఉన్న గెస్ట్ హౌస్ లో మిథున్ రెడ్డి తన అనుచరులు, గూండాలతో సమావేశమై ఈ దాడులకు వ్యూహరచన చేశారని ఆయన వెల్లడించారు. స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి, ఎన్నికలు ముగిసే వరకు జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుట్రపై సమగ్ర విచారణ జరిపి, పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులందరినీ అరెస్ట్ చేయాలని కోరారు. చంద్రబాబుకు పెద్దిరెడ్డి కుటుంబంతో లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు.

నామినేషన్ల వేళ రణరంగం

శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తొలిరోజే పుంగనూరు రణరంగంగా మారింది. నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ నేతలు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలో, ఎంపీ మిథున్‌రెడ్డికి సంబంధించిన వాహనాలు టీడీపీ కార్యకర్తలపైకి దూసుకెళ్లాయని, వైసీపీ శ్రేణులు టీడీపీ కార్యకర్తలపై దాడికి దిగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

పోలీసుల రంగ ప్రవేశం, లాఠీఛార్జ్

ఘటనా స్థలానికి చేరుకున్న చిత్తూరు ఎస్పీ ధీరజ్ కొనుబిల్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేశారు. అనంతరం టీడీపీ, వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపించివేసి, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. అయితే, టీడీపీ కార్యకర్తల నిరసనల మధ్య ఎంపీ మిథున్‌రెడ్డి చాలాసేపు నామినేషన్ల కార్యాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసులు ఆయనను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బయట టీడీపీ శ్రేణులు ఆందోళన కొనసాగించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదే తరహాలో తిరుపతిలోని నామినేషన్ కేంద్రం వద్ద కూడా ఘర్షణలు చెలరేగినట్లు సమాచారం. మొత్తంగా, నామినేషన్ల తొలిరోజే జరిగిన ఈ హింసాత్మక ఘటనలతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

ఎడిటర్ వాయిస్

స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఏ అర్హతలు ఉండాలి?

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల సమరం మొదలయింది. అన్ని పార్టీలలోని ఔత్సాహికులు పోటీకి సిద్ధం అవుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 17 మున్సిపల్ కార్పోరేషన్లు ఉండగా 13 కార్పోరేషన్లకు, 106 మున్సిపాలిటీలకు గాను 87 మున్సిపాలిటీలు, 3942 కౌన్సిలర్, కార్పోరేటర్ స్థానాలకు, 13,354 గ్రామ పంచాయతీలలో సర్పంచ్, 1,33,932 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలి ? వాటి నిబంధనలు, ఇతర విషయాలను తెలుసుకుందాం.

ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఉండాల్సిన అర్హతలు ఏమిటి ?

ఎంత వయసు ఉంటే అర్హులు ?

గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్లలో పోటీ చేయాలంటే సర్పంచ్, వార్డు సభ్యుడు, కౌన్సిలర్, కార్పోరేటర్లుగా పోటీ చేసే వారికి నామినేషన్లు దాఖలు చేసే నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి.

ఓటరు జాబితాలో పేరు ఎక్కడ ఉండాలి ?

గ్రామ పంచాయతీల్లో పోటీ చేసే వారికి సంబంధిత గ్రామ పంచాయతీలోని ఓటరు జాబితాలో పేరు ఉండాలి. మున్సిపాలిటీ కార్పోరేషన్, మున్సిపాలిటీలోని ఏదైనా వార్డు ఓటరు జాబితాలో పేరు నమోదై ఉండాలి. కేవలం తన వద్ద ఓటరు కార్డు ఉంటే సరిపోదు. ఖచ్చితంగా అది ఎన్నికల ఓటరు జాబితాలో ఉండాలి.

ఎంత మంది పిల్లలు ఉంటే పోటీకి అర్హులు ?

గతంలో ఇద్దరికి మించి పిల్లలు ఉంటే పోటీకి అనర్హులుగా నిర్ణయించారు. 2024లో దానికి సవరణలు చేశారు. ఇద్దరు పిల్లలు మాత్రమే అన్న నిబంధన రద్దు అయింది. ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు.

పోటీ చేయాలంటే ఏ విద్యార్హతలు ఉండాలి ?

ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదు. సర్పంచ్, వార్డు సభ్యుడు, కౌన్సిలర్, కార్పోరేటర్ పదవులకు ఎలాంటి అధికారిక విద్యా అర్హతలు ఉండాల్సిన అవసరం లేదు.

క్రిమినల్ కేసులు ఉంటే పోటీకి అర్హులు కాదా ?

రిప్రజెంటేషన్ ఆఫ్ ద పీపుల్ యాక్ట్, 1951 ప్రకారం కొన్ని నేరాలకు శిక్ష పడితే అనర్హత వర్తిస్తుంది. నైతిక అవినీతి కేసులు, ఎన్నికలకు సంబంధించిన నేరాలు అనర్హతకు దారితీస్తాయి. బెయిలు మీద బయట ఉన్నా శిక్ష అమలులో ఉంటే అనర్హత వర్తిస్తుంది. అప్పీలులో శిక్ష మీద స్టే ఉన్నట్లయితే పోటీకి అర్హులు అవుతారు. నామినేషన్ పత్రాలతో పాటు క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ప్రకటించాల్సి ఉంటుంది.

రిజర్వ్ స్థానాలలో పోటీ చేయాలంటే ఏం చేయాలి ?

రిజర్వ్ చేసిన స్థానాలలో పోటీ చేయాలంటే సంబంధిత కుల ధ్రువపత్రం తప్పని సరిగా పొందు పరచాలి. మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాలలో పురుషులు పోటీకి అర్హులు కారు. కుల ధ్రువపత్రం తప్పు అయినా, రద్దు అయినా అనర్హత వర్తిస్తుంది.

ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటే పోటీ చేయవచ్చా ?


ప్రభుత్వ ఉద్యోగి, స్థానిక సంస్థల ఉద్యోగి అయితే వారి రాజీనామాలు ఆమోదం పొందినట్లయితేనే ఎన్నికల్లో పోటీకి అర్హులు. స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్నా పోటీకి అనర్హులు అవుతారు. నామినేషన్ ఫారంతో పాటు డిపాజిట్, అఫిడవిట్, క్రిమినల్ కేసుల వివరాలు, ఆస్తులు, అప్పులు, విద్యా వివరాలు తప్పనిసరిగా జతచేయాలి. అఫిడవిట్లో తప్పుడు వివరాలు ఉంటే నామినేషన్ తిరస్కరిస్తారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు నామినేషన్లు దాఖలు చేయవచ్చు.

నామినేషన్ వేసేందుకు ఎవరెవరు ఎంత డిపాజిట్ చెల్లించాలి ?

గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా పోటీ చేసే వారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు అయితే రూ.500, ఇతరులు అయితే రూ.1000, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే వారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు అయితే రూ.1500, ఇతరులు అయితే రూ.3 వేలు, జడ్పీటీసీలుగా పోటీ చేసేవారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు అయితే రూ.3 వేలు, ఇతరులు అయితే రూ.6 వేలు, మున్సిపాలిటీ లేదా, కార్పోరేషన్లలో పోటీ చేసే వారు ఎస్సీ, ఎస్టీ, బీసీలు అయితే రూ.2500, ఇతరులు అయితే రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలి.

నామినేషన్ ఎప్పుడు తిరస్కరిస్తారు ?

వయసు తక్కువ ఉన్నా, ఓటరు జాబితాలో పేరు లేకున్నా, రిజర్వేషన్ స్థానంలో అర్హత లేకున్నా, డిపాజిట్ చెల్లించకుననా, అఫిడవిట్లో లోపాలు ఉన్నా, క్రిమినల్ కేసులు, ఉద్యోగాలు, బకాయిల చెల్లింపులో అనర్హతలు ఉన్నా, నామినేషన్ వేసిన వారికి ప్రపోజల్ చేసిన వారు అనర్హులయినా నామినేషన్ తిరస్కరించే అవకాశం ఉంది.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

క్రైమ్ వాయిస్

అనిశాకు చిక్కిన ముగ్గురు అధికారులు

రూ.2.50 లక్షలతో దొరికిన కీసర డిప్యూటీ తహసీల్దార్
రూ.1.20 లక్షలు తీసుకున్న విద్యుత్తు ఏఈకి రిమాండ్
రూ. 8 వేల లంచంతో పట్టుబడిన వేములవాడ గ్రామీణ తహసీల్దార్



కీసర, విశ్వం వాయిస్ న్యూస్ : లంచం తీసుకున్న ముగ్గురు అధికారులు గురువారం అనిశాకు చిక్కారు. కీసరలో రూ. 2.50 లక్షల లంచం కేసులో డిప్యూటీ తహసీల్దార్, హైదరాబాద్‌లో రూ. 1.20 లక్షలు తీసుకుంటూ విద్యుత్ ఏఈ, రూ. 8 వేలు లంచం తీసుకున్న వేములవాడ గ్రామీణ తహసీల్దార్‌లను ఏసీబీ అధికారులు వల వేసి పట్టుకున్నారు. ఇటీవలే మృతిచెందిన కీసర వాసి పన్నాల సుశీల పేరు మీద సర్వే నంబరు 183, 184లోని మూడు ఎకరాల భూమిని 22ఏ జాబితా నుంచి తొలగించి ఆమె కుమారుడు గిరిధర్‌రెడ్డికి వారసత్వ హక్కు కల్పించేందుకు కీసర డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) సందీప్‌రెడ్డి రూ.5 లక్షలు డిమాండ్ చేసి మొదటి విడతగా రూ.2.50 లక్షలు ఇవ్వాలన్నాడు. దీంతో బాధితుడు అనిశా అధికారుల సూచన మేరకు గురువారం మధ్యాహ్నం తహసీల్దారు కార్యాలయంలో రూ.2.50 లక్షల నగదును జూనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్‌కు ఇవ్వగా.. ఆ సొమ్మును విజయ్‌కుమార్‌రెడ్డి డీటీ గదిలోని బ్యాగులో పెట్టేందుకు రికార్డు సెక్షన్‌లో పనిచేసే ప్రైవేటు అసిస్టెంట్ బాలకృష్ణకు ఇచ్చాడు. అతడు నగదు తీసుకెళ్లి డీటీ బ్యాగులో పెడుతుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురినీ అదుపులోకి తీసుకొని రూ.2.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు అనిశా డీసీపీ ఆనంద్‌కుమార్ తెలిపారు.

భారీగా పేలుడు పదార్థాల పట్టివేత

తొమ్మిదిమందిపై కేసు, ఏడుగురి అరెస్టు



ఆదిలాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఆదిలాబాద్ జిల్లా మీదుగా కరీంనగర్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ పేలుడు పదార్థాలను జైనథ్ మండలం పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్ద బుధవారం ఆదిలాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ వివరాలను గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్ పాత్రికేయులకు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రవికుమార్ ద్వారా నిందితులు పేలుడు పదార్థాలు సమకూర్చుకున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇతరుల పేర్లపై తప్పుడు వేబిల్లులు తయారుచేసి బాక్సుల్లో ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, బూస్టర్లను తెలంగాణకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలా తరలించిన వాటిని క్వారీలు, మైన్లకు అధిక ధరలకు చేరవేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. నిందితుల నుంచి రూ.19 లక్షల విలువ చేసే 20 వేల ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, రూ.15 వేల విలువైన 90 బూస్టర్‌లతో పాటు వారు ఉపయోగించిన వాహనం, కారు, ఆరు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఘటనపై జైనథ్ పోలీస్‌స్టేషన్‌లో తొమ్మిదిమందిపై కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేశామన్నారు. ఈ కేసుతో సంబంధమున్న ఎండీ వహీద్, రవికుమార్‌ల పాత్రపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. సమావేశంలో డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్యాంలో మునిగి.. ఐదుగురు మహిళల మృతి

వీరందరూ ఒకే కాలనీవాసులు



పెనుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : ఇరుగుపొరుగువారు కలిసి సరదాగా డ్యాం అందాలను చూసేందుకు వెళ్లగా.. నీటిలోని ప్రమాదకర గుంతలు ఐదుగురిని బలితీసుకున్నాయి. మృతులందరూ మహిళలే. ఇందులో నలుగురు తల్లీకుమార్తెలు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం కియా సమీపాన గొల్లపల్లి రిజర్వాయర్‌లో ఈ విషాదం చోటుచేసుకుంది. పెనుకొండలోని దర్గాపేటకు చెందిన గాయత్రి, ఆమె కుమార్తె అశ్విని, పొరుగున ఉండే శంకర్, పుష్పలత దంపతులు, వారి పిల్లలు, మరో కుటుంబానికి చెందిన తల్లీ కుమార్తెలు హసీనా, మహీన్‌లు కలిసి గొల్లపల్లి డ్యాం చూసేందుకు శుక్రవారం ఉదయం రెండు ద్విచక్రవాహనాలపై వెళ్లారు. డ్యాం పరిసరాలను వీక్షిస్తూ బ్యాక్ వాటర్ వైపు చేరుకున్నారు. అక్కడ శంకర్ తన ఇద్దరు పిల్లలను నీటిలో దిగకుండా గట్టుపై ఉండి చూసుకుంటున్నారు. మిగిలిన వారు నీళ్లలోకి దిగారు. అయితే, ఆ ప్రాంతంలో ప్రమాదకర గోతులు ఉండటంతో వారందరూ మునిగిపోయారు. ఇది గమనించిన శంకర్.. గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల పొలాల్లో ఉన్న వారు వచ్చి రక్షించే ప్రయత్నం చేసినా, ఫలితం లేకుండా పోయింది. అప్పటికే నీటిలో మునిగి గాయత్రి (50), అశ్విని (23), పుష్పలత (29), హసీనా (43), మహీన్ (17)లు ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలం నుంచి మృతదేహాలను పోలీసులు పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబసభ్యుల రోదనతో అక్కడ విషాదఛాయలు నెలకొన్నాయి.

ఆమె ప్రాణం తీసిన యువకుల కారు రేసింగ్

ద్విచక్ర వాహనానికి ఢీకొనడంతో భార్య మృతి, భర్త పరిస్థితి విషమం



భూత్పూర్, విశ్వం వాయిస్ న్యూస్ : యువకుల కారు రేసింగ్ సరదా ఓ కుటుంబాన్ని ఛిద్రం చేసింది. బంధువు పెళ్లికి భర్త, కుమార్తెతో వెళ్తున్న మహిళను బలి తీసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ పురపాలికలోని అమిస్తాపూర్‌కు చెందిన టైలర్ షాకీర్, ఆయన భార్య షహానబేగం (40), కుమార్తె ఆయారా కలిసి శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై మహబూబ్‌నగర్‌లో వివాహానికి వెళ్తున్నారు. అమిస్తాపూర్‌లోని యూపీఎస్ పాఠశాల సమీపంలో మలుపు వద్ద వేగంగా వచ్చిన రెండు కార్లు ఒకదాని తర్వాత ఒకటి వరుసగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాయి. తీవ్ర గాయాలైన షహానబేగం అక్కడికక్కడే మృతి చెందారు. షాకీర్ రెండు కాళ్లు, చేతులు విరిగిపోయాయి. పరిస్థితి విషమంగా ఉంది. తల్లి ఒడిలో ఉన్న చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులు, మృతదేహాన్ని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు రెండు కార్లలో పోటాపోటీగా అతివేగంతో వెళ్తుండటంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఓ కారు వెళ్లిపోయింది. మరో కారుతో పాటు అందులోని విద్యార్థులను పోలీసులు ఠాణాకు తరలించారు.



విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు



శనివారం, 17 అక్టోబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమూజ బాధ్యత

www.viswamvoice.com

కాకినాడ తీరాన దాండియా రంగుల సందడి!

శరన్నవరాత్రి వేళ 'వేగా జ్యువెలర్స్' ఆధ్వర్యంలో 'రాగా దాండియా ఉత్సవ్ 2.0'



కాకినాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కళలు, సంస్కృతి, ఆత్మీయతలకు నిలయం మన కాకినాడ నగరం. ప్రశాంతతకు మారుపేరైన 'పెన్నన్న పట్నం'గా, తీపి గుబాళింపుల 'కాజాల పట్నం'గా ఖ్యాతికెక్కిన ఈ తీర నగరంలో దేవీ శరన్నవరాత్రుల వేళ పండుగ వాతావరణం పతాక స్థాయికి చేరుకుంటోంది. సంప్రదాయ పూజలతో పాటు సమాజమంతా ఏకమై జరుపుకునే వేడుకలకు కాకినాడ సిద్ధమవుతోంది. గుజరాత్ వీధులను తలపించే దాండియా, గర్బా నృత్యాల లయబద్ధమైన దరువులతో నగరాన్ని ఉర్రూతలూగించేందుకు ప్రముఖ లగ్జరీ ఆభరణాల సంస్థ 'వేగా జ్యువెలర్స్' అత్యంత ప్రతిష్టాత్మకంగా 'రాగా దాండియా ఉత్సవ్ 2.0' పేరిట భారీ సాంస్కృతిక మహోత్సవానికి వేదికను సిద్ధం చేసింది. వీ వైబ్ సంస్థ సహకారంతో అక్టోబర్ 18వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటల నుండి నాగమల్లి తోట జంక్షన్‌లోని 'ద్వారంపూడి ఫంక్షన్ హాల్'లో ఈ వేడుక అత్యంత వైభవంగా జరగనుంది.

గుజరాత్ గల్లీలను తలపించేలా సంగీత హోరు, నృత్యాల జోరు

సాంప్రదాయ నవరాత్రి నృత్యాలకు ఆధునిక వినోదాన్ని జోడించి ఈ సాయంత్రాన్ని ఒక మధురానుభూతిగా మార్చనున్నారు. బిగ్ బాస్ ఫేమ్ ఉదయ్ మాస్టర్ నేతృత్వంలోని ప్రత్యేక డ్యాన్స్ ట్రూప్ ఇచ్చే ప్రదర్శనలు ఈ ఈవెంట్‌కే హైలైట్‌గా నిలవనున్నాయి. ఇద్దరు ప్రముఖ డీజేల సంగీత ఝరి, హోరెత్తించే పంజాబీ ధోల్ దరువుల నడుమ వర్ణరంజితమైన సంప్రదాయ దుస్తుల్లో యువతీయువకులు, మహిళలు దాండియా కర్రలతో చేసే నృత్యాలు వేదికను హోరెత్తించనున్నాయి.

తెలుగు సంస్కృతి, ఆధునిక ఆకర్షణల మేళవింపు

ఈ ఉత్సవానికి విచ్చేసే అతిథులకు భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా హారతి, తిలకంతో స్వాగతం పలికే ఏర్పాట్లు చేశారు. ప్రాంగణంలో సందర్శకుల కోసం:

రుచుల విందు: నోరూరించే సంప్రదాయ వంటకాల ఫుడ్ స్టాల్స్, రిఫ్రెష్ చేసే ప్రత్యేక మాక్‌టైల్ కౌంటర్లు.

కళాత్మక వినోదం: మహిళలు, యువతుల కోసం రంగురంగుల గాజుల స్టాల్స్, ఫేస్ పెయింటింగ్ బూత్‌లు, ఉత్సాహభరితమైన సంప్రదాయ పోటీలు.

మధుర జ్ఞాపకాల కోసం: వేడుక క్షణాలను పదిలపరుచుకునేందుకు సరికొత్త మ్యాగ్నెటిక్ ఫోటో బూత్‌లు, ఆకర్షణీయమైన సెల్ఫీ పాయింట్లు.

వేదికపై ప్రముఖుల సందడి

ఈ సాంస్కృతిక ఉత్సవానికి కాకినాడ నగర ప్రముఖులు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు (పంతం నానాజీ) ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను శాస్త్రోక్తంగా ప్రారంభించనున్నారు. వీరితో పాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సినీ తారలు, స్థానిక రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు హాజరై సందడి చేయనున్నారు.

బంధాలను బలపరిచే పండుగ వేడుక

1989 నుండి కష్టమర్ల నమ్మకానికి, నాణ్యమైన ఆభరణాలకు చిరునామాగా నిలిచిన వేగా జ్యువెలర్స్, లాభాపేక్షతో కూడిన వ్యాపారానికే పరిమితం కాకుండా నగర సంస్కృతికి అద్దం పట్టే కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ వేడుకల ప్రాధాన్యతను వివరిస్తూ వేగా జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ వనమా, "నవరాత్రి అనేది భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రజలందరినీ కలిపి ఉంచే ఒక అపురూప పండుగ. కాకినాడ నగర కుటుంబాలు, యువత ఈ వేడుకల స్ఫూర్తిని పంచుకుంటూ జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలనే సంకల్పంతో ఈ వేదికను తీర్చిదిద్దాం" అని పేర్కొన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్ వనమా మాట్లాడుతూ, సమాజంలో పరస్పర ఆత్మీయతలను, బంధాలను బలపరచడమే ఈ ఉత్సవం ముఖ్య ఉద్దేశమని, నగర మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంప్రదాయ పండుగ వాతావరణం, ఉర్రూతలూగించే సంగీతం, కుటుంబ సమేతంగా ఆస్వాదించే వినోదం.. వీటన్నింటి కలయికగా సాగనున్న 'రాగా దాండియా ఉత్సవ్ 2.0' కాకినాడ నగరవాసులకు ఒక సరికొత్త అనుభవాన్ని మిగల్చనుంది.

మాదిగలకు ఎమ్మెల్సీ హామీ చంద్రబాబు నెరవేర్చాలి

లేదంటే 2029 ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తాం



రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : గత ఎన్నికల సందర్భంగా కోనసీమ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే మాదిగ లకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు విజ్ఞప్తి చేశారు స్థానిక ప్రెస్ క్లబ్లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు మాదిగలు సంపూర్తిగా మద్దతు తెలిపారని దాంతో అధికారం లోకి వచ్చిందని అన్నారు .మాలల బెదిరింపులకు చంద్రబాబు నాయుడు లొంగిపో తున్నారని, మాదిగలకు రాజ్యాధికారం ఇస్తే వారి మాలల ఓట్లు రావనే భయపడుతున్నారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తాము కూడా అదే పని చేస్తామని అన్నారు. 2014లోనూ 2024 లోనూ చంద్రబాబు నాయుడు మాదిగలను మోసం చేశారని గుర్తు చేశారు. ఈసారి ఈసారి ఎమ్మెల్సీ పదవి కచ్చితంగా మాదిగలకు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేని యెడల 2029 ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తారని కూటమి పార్టీలను ఓడించడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన చైతన్య వంతులు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేటి రాంప్రసాద్ రాచర్ల సుధాకర్ ఆళ్లగడ్డ సతీష్ కూరాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

మునికూడలి గ్రామానికి చెందిన

వైసిపి నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరిక



సీతానగరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నాయకత్వానికి, జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సీతానగరం మండలం మునికూడలి గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్సీపీ నాయకులు బుడుగు గంగయ్య,బుర్ర శేఖర్,ముండేటి కిరణ్,పిడుగు రాము,బుంగ అఖిల్ జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జనసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని,పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కొత్తగా చేరిన నాయకు లు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చే యాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిననాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నేతృత్వంలో సీతానగరం మండ లాన్ని,మునికూడలి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి శాయశక్తులా కష్టపడతామని, జన సేన పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్




కాకినాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లాలో పురపాలక సంఘ (మున్సిపల్) ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను అత్యంత పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లాలోని పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దా పురం, సామర్లకోట పురపాలక సంఘాల్లో విస్తృతంగా పర్య టించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధం చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూముల ఏర్పాట్ల పనులను క్షేత్ర స్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు.?ఈ తనిఖీల సమయంలో ఎన్నికల సామగ్రి పంపిణీ పోలింగ్ పూర్తయిన తర్వాత సామగ్రి స్వీకరణ ఓట్ల లెక్కింపు అలాగే బ్యాలెట్ పెట్టెలు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో సమీక్షించారు.పతీ కేంద్రం లోనూ విద్యుత్, తాగునీరు సరఫరా మరుగు దొడ్లు, మైక్ సిస్టమ్స్ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండా లన్నారు.?పోలింగ్, కౌంటింగ్ విధులు నిర్వహించే అధి కారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వసతులు కల్పించాలన్నారు.??స్ట్రాంగ్ రూముల వద్ద రెండు అంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని, సిసిటీవీ కెమెరాల నిరంతర నిఘా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిష నర్లకు, రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యున్నత ప్రాధా న్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నిర్వ హణలో ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, విద్యుత్ తదితర సంబంధిత శాఖల అధికారులు నిరంతరం సమన్వయంతో పని చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను , రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, కోడ్ నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలన్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత కాపాడేలా ప్రతీ ఒక్క అధికారి బాధ్యతా యుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్లు, ఎస్ దివిజ రాజేశ్వరరావు, కె శ్రీకాంత్ రెడ్డి, పోలీసు ఉన్నతా ధికారులు, రెవెన్యూ అధికారులు ఇతర ఎన్నికల విభాగా ధిపతులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ ప్రక్రియను

పూర్తి పారదర్శకతతో నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



కాకినాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైస్ మిల్లర్లు అత్యంత వేగవంతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లోని విధాన గౌతమి సమావేశ మందిరం లో పౌరసరఫరాల సంస్థ, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులు, ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2926-27 ధాన్యం సేకరణకు సంబంధించి రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ, అగ్రిమెంట్లు సమర్పించడం, రైతులకు సరిపడా గోను సంచులు సరఫరా, రైస్ మిల్లర్ల వద్ద ధాన్యశీ బస్తాలు దింపుటకు కూలీల సంఖ్య పెంచడం వంటి అంశాలపై జేసీ అపూర్వ భరత్ రైస్ మిల్లర్లతో చర్చించి, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణలో ఎలాంటి ఆలస్యం జరగకుండా రైస్ మిల్లర్లు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్లు తక్షణమే నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించడంతో పాటు ఒప్పంద ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన గోనె సంచులను ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని, మిల్లుల వద్ద వాహనాల రద్దీ సమస్యలు తలెత్తకుండా, ధాన్యం బస్తాలు దింపుటకు అవసరమైన హమాలీలు సంఖ్యను పెంచి త్వరితగతిన ఖాళీ చేయించాలని మిల్లర్లకు జేసీ దిశానిర్దేశం చేశారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించుకునేలా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయం తో పనిచేయాలని జేసీ సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే రైస్ మిల్లర్లపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, జాప్యం లేకుండా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.ఆనందరావు, డీఎస్వో టి.ప్రసన్నలక్ష్మి దేవి, డీసీవో శ్రీనివాసు రెడ్డి, వ్యవసాయ అధికారి వీటీ.రామారావు, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ నున్న రామకృష్ణ, ఇతర రైస్ మిల్లులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శనివారం, 17 అక్టోబర్ 2026
www.viswamvoice.com



మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ పరిశీలన

పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల తనిఖీ : జిల్లా ఎస్ పి రాహుల్ మీనా



అమలాపురం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రాహుల్ మీనా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. శుక్రవారం రామచంద్రపురం, ముమ్మిడివరం మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని స్టీల్‌వెల్‌పేట, బ్రాడీపేట వార్డుల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ తనిఖీ చేశారు. ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ముమ్మిడివరం మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ వీధి, బల్ల గేట్ సెంటర్ వార్డుల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. జీఎంసీ బాలయోగి బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భౌగోళిక పరిస్థితులు, రాకపోకల మార్గాలు, మార్గ సూచిక పటాలు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల ఏర్పాటు, పోలీసు బందోబస్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు నివారణ చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో అల్లర్లు లేదా ఇతర సమస్యలకు కారణమైన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో రాత్రి బస కార్యక్రమాలు, గ్రామ సందర్శనలు, నాకాబందీ, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ పోలీసు తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు వివరించారు. ఆయుధాల డిపాజిట్‌తో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అక్రమ నగదు, మద్యం, ఆయుధాలు, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వినియోగించే వస్తువుల రవాణాను అరికట్టేందుకు రామచంద్రపురం, ఐ.పోలవరం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసినా, ప్రజలను రెచ్చగొట్టేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెట్టినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డీఎస్పీ ఎం. శేషు, ప్రత్యేక విభాగం సీఐ పుల్లారావు, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కేవీఆర్‌ఆర్ రాజు, ముమ్మిడివరం సీఐ ఎం. మోహన్ కుమార్, రామచంద్రపురం ఎస్ఐ ఎస్. నాగేశ్వరరావు, ద్రాక్షారామ ఎస్ఐ ఎం. లక్ష్మణ్, ముమ్మిడివరం ఎస్ఐ బి. శివకృష్ణ, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తొలి రోజు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పూర్తి

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

అమలాపురం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రెండవ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, రామచంద్రపురం, ముమ్మిడివరం పురపాలక సంఘాల్లో తొలి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మూడు పురపాలక సంఘాల పరిధిలో చైర్‌పర్సన్, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

అమలాపురం పురపాలక సంఘం

అమలాపురం పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ పదవికి తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. మొత్తం 36 వార్డులకు గాను 12వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి సంబంధించి ఒక నామినేషన్ పత్రం స్వీకరించారు. మిగిలిన 35 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు.

రామచంద్రపురం పురపాలక సంఘం

రామచంద్రపురం పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ పదవికి తొలి రోజు నామినేషన్లు దాఖలు కాలేదు. మొత్తం 32 వార్డులకు గాను 6వ, 20వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్ పత్రాలను స్వీకరించారు. మిగిలిన 30 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు.

ముమ్మిడివరం పురపాలక సంఘం

ముమ్మిడివరం పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ పదవికి తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. మొత్తం 23 వార్డులకు సంబంధించి కూడా ఎలాంటి నామినేషన్ పత్రాలు స్వీకరించలేదని కలెక్టర్ తెలిపారు. పురపాలక సంఘాల ఎన్నికల ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

అమలాపురంలో కూటమి నాయకుల సమీక్షా సమావేశం



అమలాపురం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అమలాపురం పట్టణంలో కూటమి నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం మెట్ల రమణబాబు నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ఎన్నికల వ్యూహాలు, వార్డుల వారీగా కూటమి పార్టీల బలాబలాలపై నాయకులు చర్చించారు. అమలాపురం పట్టణ పరిధిలోని మొత్తం 36 వార్డుల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అమలాపురం పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. వార్డుల వారీగా పార్టీ శ్రేణులు సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితులు తప్పనిసరిగా పాటించాలి - ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడరాదు
ప్రచార ఖర్చుల వివరాలను రోజువారీగా నమోదు చేయాలి - జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



అమలాపురం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిర్దేశించిన ఎన్నికల వ్యయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని స్పష్టం చేశారు. 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి గరిష్ఠంగా రూ.4 లక్షలు, వార్డు సభ్యుల అభ్యర్థి రూ.1 లక్ష వరకు ఖర్చు చేయవచ్చు. 10 వేలలోపు జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్యుల అభ్యర్థికి రూ.60 వేల వరకు వ్యయ పరిమితి ఉంటుంది. ఎంపీటీసీ అభ్యర్థికి రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థికి రూ.8 లక్షల వరకు ఖర్చు చేసే పరిమితి ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, సంబంధిత స్థానానికి వర్తించే తుది వ్యయ పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులు, ఎన్నికల అధికారుల సూచనల మేరకు నిర్ధారించుకోవాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రచారానికి చేసిన ప్రతి ఖర్చును నిర్దేశిత రిజిస్టర్‌లో రోజువారీగా నమోదు చేయాలి. ప్రచార వాహనాలు, కరపత్రాలు, బ్యానర్లు, సభలు, సమావేశాలు, ఇతర ప్రచార సామగ్రికి సంబంధించిన ఖర్చుల బిల్లులు, రశీదులను భద్రపరచాలి. ఎన్నికల వ్యయ ఖాతాలను సంబంధిత ఎన్నికల అధికారి సూచించిన విధానంలో, నిర్ణీత గడువులోగా సమర్పించాలి. పంచాయతీరాజ్ ఎన్నికలకు వర్తించే నిబంధనల ప్రకారం ఫలితాల ప్రకటన నుంచి 45 రోజుల్లోగా వ్యయ ఖాతాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు, నిత్యావసర వస్తువులు లేదా ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయరాదు. ఓటు వేయడానికి ప్రతిఫలంగా డబ్బు లేదా వస్తువులు ఇవ్వడం, తీసుకోవడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఎన్నికల అక్రమాలను అరికట్టేందుకు నిఘా బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. ఎన్నికల అక్రమాలు గుర్తించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ వాహనాలు, కార్యాలయాలు, అతిథి గృహాలు, ప్రభుత్వ సిబ్బంది లేదా ప్రజాధనంతో నిర్వహించే వనరులను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించరాదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న ప్రాంతాల్లో కొత్త పథకాల ప్రకటనలు, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయోజనాల పంపిణీ, నిషేధిత శంకుస్థాపనలు, అభివృద్ధి పనుల ప్రకటనల విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రచార సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, లౌడ్‌స్పీకర్ల వినియోగానికి సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్ల వినియోగంపై ఉన్న నిషేధ నిబంధనలను పాటించాలి. ప్రైవేటు ఇళ్లు, ప్రహరీలు, భవనాలపై యజమానుల అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయరాదు. ప్రభుత్వ, ప్రజా ఆస్తులపై ప్రచార సామగ్రి ఏర్పాటు విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించాలని తెలిపారు. కులం, మతం, భాష పేరుతో ఓట్లు కోరడం, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం నిషేధమని పేర్కొన్నారు. ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచార వేదికలుగా ఉపయోగించరాదు. ప్రత్యర్థులపై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రచారం నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ కోరారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

గూడాల నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

ఎమ్మెల్యే ఆనందరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ సమక్షంలో పార్టీలో చేరిన ఎస్సీ, బీసీ వర్గాల ప్రజలు



అమలాపురం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ తెలిపారు. అల్లవరం మండలం గూడాల గ్రామంలోని మట్టపర్తివారిపాలెంలో గూడాల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పంపిరెడ్డి కాశీ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన పలువురు నాయకులు, మహిళలు, యువకులు టీడీపీలో చేరారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే ఆనందరావు కొత్తగా పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే అమలాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మరికొందరికి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని, అమలాపురం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆనందరావు ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి పార్టీలో చేరికలకు కారణమని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కారంపై గ్రామస్థుల ఆశలు

మట్టపర్తివారిపాలెం గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేసినా తమ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఆనందరావు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తమ గ్రామంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్య పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గంధం పల్లంరాజు, క్షత్రియ కార్పొరేషన్ నాయకుడు సత్తిబాబు రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆనందరావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వివిధ గ్రామాల ప్రజలు టీడీపీలో చేరడం పార్టీకి బలాన్నిస్తుందని పేర్కొన్నారు. మట్టపర్తివారిపాలెం గ్రామానికి చెందిన మట్టపర్తి సత్యనారాయణ, మట్టపర్తి బాలరాజు, మట్టపర్తి నరసింహమూర్తి, మట్టపర్తి రామకృష్ణ, మట్టపర్తి సింహాద్రి, మట్టపర్తి శ్రీను, మట్టపర్తి విజయ్ కుమార్, మట్టపర్తి శివ, మట్టపర్తి చిన్న సత్యనారాయణ, మట్టపర్తి శ్రీనివాసరావు, మట్టపర్తి నాగేశ్వరరావు, మట్టపర్తి రాయుడి, బొక్క వెంకటరమణ, బొక్క శ్రీనివాసరావు, భైరవమూర్తి, మట్టపర్తి సత్తిబాబు, మట్టపర్తి గోపి, మట్టపర్తి వెంకటేశ్వరరావు, మట్టపర్తి రాంబాబు, మట్టపర్తి రమేష్, మట్టపర్తి సతీష్, చప్పిడి రాంబాబు, మట్టపర్తి ప్రకాశం, మట్టపర్తి లోవరాజు, మట్టపర్తి నాగరాజు, మట్టపర్తి పుల్లారావు, దొంగ సత్యనారాయణ, దొంగ వీరేశ్వరరావు తదితరులు టీడీపీలో చేరారు. మహిళల్లో మట్టపర్తి అనంతలక్ష్మి, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, అరుణ, మల్లేశ్వరి, దుర్గ భవాని, నాగమణి, లక్ష్మి, పద్మావతి, మంగాయమ్మ, దుర్గలక్ష్మి, కల్పన, శాంతకుమారి, వేణి, సత్య, మంగాదేవి, పల్లాలమ్మ, సూర్యావతి, వెంకటలక్ష్మి, మాధవి, విరవేణి, పుష్పావతి, నీత, వరలక్ష్మి, రేష్మ, సునీత, బొక్క మంగాదేవి, బొక్క నాగలక్ష్మి, దొంగ భూలక్ష్మి, దొంగ సావిత్రి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నియోజకవర్గ పరిశీలకురాలు వనమాడి సునీత, పెచ్చేటి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, చిక్కాల గణేష్, కర్రి రామస్వామి, బొర్రా ఈశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా, సమన్వయంతో నిర్వహించాలి

ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులకు దిశానిర్దేశం : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



కాకినాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను పూర్తి అవగాహనతో, సమన్వయంతో, జవాబు దారీతనంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంశాన్ని నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి చేస్తూ, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నోడల్ అధికారులకు అప్పగించిన పనులు పూర్తి సమర్థతతో నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్లు జాబితాలు విభజించాలని అదేవిధంగా ఏ ఎస్ డి కాపీని, మార్క్డ్ కాపీని రూపొందించాలని, ఓటర్ స్లిప్పులను ప్రింట్ చేయించి ఓటర్లకు పంపిణీ చేయాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ పూర్తయిన తదుపరి పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు కేటాయించి బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, త్రాగునీరు మరుగుదొడ్డి విద్యుత్ సౌకర్యం రహస్య ఓటింగ్ కంపార్ట్మెంటు రూప కల్పనపై దృష్టి పెట్టాల న్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు 9,900 మంది ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు ఫ్లయింగ్ సర్వే లెన్స్ స్క్వాడ్ స్టాటిస్టికల్ సర్వే లెన్స్ స్క్వాడ్లు నిర్దేశిత విధులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణ సమన్వయం, ముందస్తు ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణతో కూడిన బాధ్యతాయుత మైన ప్రక్రియ అన్నారు. ఎన్నికలకు సంబం ధించిన వివిధ విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండాలని, ప్రతి నోడల్ అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను స్పష్టంగా అర్థం చేసుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలు,

మార్గ దర్శకాలు, విధివిధా నాలపై నోడల్ అధికారులు పూర్తి

అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసే ఆదేశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి ప్రకారం కార్యాచరణ చేప ట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎదు రయ్యే సమస్యలను, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో సిబ్బంది నియామకం, శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎన్నికల సామగ్రి సమీకరణ, రవాణా, భద్రత, సమాచార వ్యవస్థ, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై సంబం ధిత నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ప్రతి విభాగానికి సంబంధించిన పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులపై నిర్దేశిత విధానంలో స్పందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అందే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, భద్రపరచడం వంటి అంశాల్లో నిర్దేశిత విధివిధానాలను పాటించాలన్నారు ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, వారికి కేటాయించిన విధులపై స్పష్టత కల్పించాల న్నారు.ఎన్నికల నిర్వహణలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, మున్సిపల్ పరిపాలన, రవాణా, సమాచార వ్యవస్థలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నోడల్ అధికారులు తమ బాధ్య తలను సమర్థవంతంగా నిర్వ ర్తిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా, అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునేందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డాక్టర్ డి తిప్పే నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ, పెద్దాపురం ఆర్టీవో పి కృష్ణమూర్తి, సిపిఓ పి త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, ఎస్ జి ఎస్ డబ్ల్యు నో డల్ అధికారి జే వేణు గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జ్యోతుల రాము, జడ్పి సీఈఓ లక్ష్మణరావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ జిజిహెచ్ నోడల్ అధికారి ఎన్ శ్రీధర్ , జి ఎం: డి ఐ సి సిహెచ్ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

సర్పంచ్ పదవిపై ఏకాభిప్రాయానికి వచ్చిన ఆశావాహులు



తుని/ కోటనందూరు, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : అంతా ఏకాభిప్రాయానికి వచ్చారు.అధిష్టానం ని

పిఠాపురంలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్‌ను పరిశీలించిన ఎస్పీ

ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్



కాకినాడ/పిఠాపురం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, శుక్రవారం పరిశీలించారు. పిఠాపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం రధాలపేట, ఇందిరానగర్, పిఠాపురం అగ్రహారం ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతా చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, ఓటర్లు క్రమబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా క్యూలైన్లను నిర్వహించాలని ఎస్పీ సూచించారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఘర్షణలు, బెదిరింపులు, ఓటర్లను ప్రలోభపెట్టే లేదా ప్రభావితం చేసే చర్యలను అరికట్టేందుకు నిరంతరం నిఘా ఉంచాలన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. పోలీసు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

ఆహార భద్రత నూతన ఆవిష్కరణలతోనే ప్రజారోగ్యం సాధ్యం

ఉపకులపతి ప్రొఫెసర్ సి ఎస్ ఆర్ కే ప్రసాద్ - జేఎన్టీయూకేలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

వర్సిటీలో 'నేడు నూతన ఆవిష్కరణలు - రేపటి పోషణ' నినాదంతో సదస్సు.



కాకినాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలోని ఫుడ్ టెస్టింగ్ లాబొరేటరీ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆహార దినోత్సవం-2026' వేడుకలను శుక్రవారం వర్సిటీ అలుమ్ని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని "నేడు నూతన ఆవిష్కరణలు - రేపటి పోషణ" అనే ప్రధాన నినాదంతో ఏర్పాటు చేశారు.

ఆధునిక సాంకేతికతతోనే ఆహార నాణ్యత:

కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, ఆహార భద్రతా ప్రమాణాల పక్కా అమలు, కల్తీ ఆహార పదార్థాల నియంత్రణ నేటి సమాజానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆహార ఉత్పత్తుల తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడం ద్వారా ఆహార నాణ్యతను పెంచడంతో పాటు ప్రజారోగ్యాన్ని రక్షించవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు ఆహార శాస్త్రం, సాంకేతికత, నాణ్యతా నియంత్రణ వంటి అంశాలలో సరికొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

హాజరైన ప్రముఖులు:

ఈ సదస్సులో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల ప్రాధికార సంస్థ సదరన్ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ (టెక్నికల్) చందనశ్రీ దేవరపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియా ఫుడ్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎన్‌పీడీ విభాగాధిపతి నిరుపమ ఎస్. దేశికన్, యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. పద్మరాజులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. జేఎన్టీయూకే అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ పి. రామకృష్ణ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొనగా, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి మరియు ఫుడ్ టెస్టింగ్ లాబొరేటరీ హెడ్ డాక్టర్ వి. జయప్రసాద్ కన్వీనర్‌గా వ్యవహరించారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ:

జేఎన్టీయూకే ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఆహార ఉత్పత్తుల నాణ్యత పరీక్షలు, విశ్లేషణాత్మక సేవలు, శిక్షణ కార్యక్రమాలు అందిస్తూ ఆహార పరిశ్రమ అభివృద్ధికి, ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సురక్షితమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం, ఆహార భద్రతపై సమాజంలో విస్తృత చైతన్యం తీసుకురావడం లక్ష్యంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఎన్నికల విధివిధానాలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేశీధర ప్రసాద్



కాకినాడ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబం ధనలను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేశీధర ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ సంబంధించి రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు 2026 నిర్వహణకు సంబంధించి జిల్లాలో నియమితులైన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, ఎన్నికల నియమావళి, సంబంధిత రికార్డుల నిర్వహణ, ఎన్నికల సామగ్రి స్వీకరణ, భద్రపరచడం, పంపిణీ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ ఎన్నికల నిర్వహణ లో ప్రతి దశ కీలకమైనందున, ఎన్నికల విధులకు నియ మితులైన రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు ఎంపీడీవోలు ఎన్నికల మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సమన్వయంతో పని చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి రెండు దఫాలు శిక్షణను నిర్వహించి పోలింగ్ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించారు. నిష్పక్షపాతం నిజాయితీగా ఎన్నికల నిర్వహించి ప్రజా విశ్వాసాన్ని. నమ్మకాన్ని పొందాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అపనమ్మకానికి, పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీ లన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా రూపకల్పన, పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలోనూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గ దర్శకాలను తప్పకుండా అమలు చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థులు సమర్పించే పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, నిర్దిత గడువులు, విధి విధానాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన సమయంలో అర్హతలు, అనర్హతలకు సంబంధించిన నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని, సంబంధిత చట్టాలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల నామినేషన్ల అంగీకారం లేదా తిరస్కరణ విషయంలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిం చడంతోపాటు అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకుని, వాటి స్వీకరణ, భద్రపరచడం, పంపిణీ ప్రక్రియలను పక్కాగా నిర్వహించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, చెరిగి పోని సిరా, పోలింగ్‌కు సంబంధించిన ఫారాలు, రిజిస్టర్లు, ఇతర ఎన్నికల సామగ్రిని నిర్దేశి త జాబితా చెక్ లిస్ట్ ప్రకారం సరఫరా చేయా లన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సమయంలో సం బంధిత పోలింగ్ కేంద్రాలకు అవసరమైన వస్తువులన్నీ సక్రమంగా చేరేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని, సామగ్రి కొరత లేదా ఇతర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారుల విధుల నిర్వ హణకు అవస రమైన హ్యాండ్‌బుక్‌లను సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల నుండి స్వీకరించి వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేసి, శిక్షణా కార్యక్రమంలో వాటి వినియోగంపై పరిపూర్ణమైన అవ గాహన కల్పించారన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో హ్యాండ్‌బుక్‌లలోని సూచనలు, ఎన్నికల సంఘం జారీ చేసే తాజా ఆదేశాలను అనుసరిం చాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నిబంధనలను పాటించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ఏ అభ్యర్థికి లేదా రాజకీయ పార్టీకి అను కూలంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు అందినప్పుడు వాటిని నిర్దేశిత విధానంలో పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు సమన్వయం ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్లకు ఎటువంటి ఒత్తిడి, ప్రలోభాలు లేదా ఆటం కాలు ఎదురు కాకుండా పర్య వేక్షించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి వారి బాధ్యతలను స్పష్టంగా తెలియజేసి,విధుల కేటాయింపు, సమయపాలన, సమాచార మార్పిడి వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.ఓట్ల లెక్కింపు సమయంలో పారదర్శ కతను పాటిస్తూ, ప్రతి దశలో అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాల న్నారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికల నిర్వ హణకు సంబంధించి నియమితులైన, ఆర్వోలు సహాయ ఆర్వోలు, ఎంపీ డీవోలు పరస్పర సమన్వ యంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకుని, అవసరమైన మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎన్నికల నిర్వహణలో చిన్నపాటి నిర్లక్ష్యానికి కూడా అవకాశం ఇవ్వకుండా, చట్టబద్ధత, పారదర్శకత, నిష్పాక్షికత, సమయపాలనకు ప్రాధాన్య తనిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రజా స్వామ్య ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెంపొందించేలా, అర్హులైన ప్రతి ఓటరు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పిం చేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ కుమారి ప్రియ, జెడ్పి సీఈఓ లక్ష్మణ రావు, ఆర్డిఓ ఎస్ మల్లి బాబు, జడ్పీ డిప్యూటీ సీఎం శ్రీ లలిత ఎంపీ డీవోలు రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం మున్సిపల్ చైర్‌పర్సన్ వైసీపీ అభ్యర్థిగా బదిరెడ్డి ఆశలత గోవింద్

ఏలేశ్వరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : ఏలేశ్వరం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బదిరెడ్డి ఆశలత గోవింద్ పేరును వైసీపీ అధిష్టానం ఖరారు చేసింది. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.

ప్రజాసేవలో అనుభవం.. కుటుంబానికి రాజకీయ నేపథ్యం

బదిరెడ్డి ఆశలత గతంలో కౌన్సిలర్‌గా, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా పనిచేశారు. ప్రస్తుతం ఏలేశ్వరం పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఆమె భర్త బదిరెడ్డి గోవింద్ వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా పనిచేస్తుండగా, గతంలో ఆయనతో పాటు ఆశలత అత్త బదిరెడ్డి వెంకటరమణమ్మ కూడా కౌన్సిలర్లుగా సేవలందించారు.

ప్రకటించిన నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు



గత పాలకవర్గం విజయానికి గోవింద్ కీలక పాత్ర

గత నగర పంచాయతీ ఎన్నికల్లో పాలకవర్గం విజయంలో బదిరెడ్డి గోవింద్ కీలక పాత్ర పోషించారు. పట్టణంలోని వివిధ వర్గాలతో ఆయనకు ఉన్న పరిచయాలు, ప్రజలతో సత్సంబంధాలు బదిరెడ్డి కుటుంబానికి రాజకీయంగా బలంగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనుభవం, స్థానిక పరిచయాలు, కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని బదిరెడ్డి ఆశలత గోవింద్‌ను చైర్‌పర్సన్ అభ్యర్థిగా వైసీపీ ప్రకటించడం ఏలేశ్వరం మున్సిపల్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

కోరమండల్ ఎరువుల కర్మాగారం వద్ద భారీ అన్నదానం



కాకినాడ రూరల్, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ మండలం వాకలపూడి కోరమండల్ ఎరువుల కర్మాగారం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు పురస్కరించుకుని శుక్రవారం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. వాకలపూడి, వలస పాకల, సూర్యారావుపేట, హార్బర్ పేట చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తులు, ఫ్యాక్టరీ కార్మికులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఫ్యాక్టరీ యాజమాన్యం సహకారం తో ఆలయ వైభవాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సలాది శ్రీనివాస బాబా , కాంట్రాక్టర్స్ రెడ్డిపల్లి శ్రీనివాసరావు, మాధవరపు తిరుమలరావు, యూనియన్ సభ్యులు రాజు, లక్ష్మణ, శ్రీను, కాండ్రేగుల గణేష్,మాధవరపు వీరభద్రరావు, అధిక సంఖ్యలో ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.


టీడీపీ మైనార్టీ సెల్ నూతన కమిటీ నియామకం

అధ్యక్షుడిగా గౌస్ మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సయ్యద్ ఉమర్



కాకినాడ రూరల్, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా గౌస్ మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సయ్యద్ ఉమర్‌ను ఎంపిక చేశారు. వాకలపూడి మహాలక్ష్మినగర్‌లోని తమ నివాసంలో శుక్రవారం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు కమిటీని ప్రకటించారు. 18 మందితో కమిటీని ఏర్పాటు చేయగా.. ఉపాధ్యక్షులుగా షేక్ శిష్టి, బషీర్ అహ్మద్ బాబ్జీలను నియమించారు. సభ్యులుగా షేక్ మీరా సాహెబ్, షేక్ నాగూర్, ఎండీ గులాబ్, షేక్ సత్తార్, షేక్ బ్రహ్మ సాహెబ్, షేక్ హుస్సేన్, అహ్మద్ ఉన్సు బేగం, షేక్ కబీర్, షేక్ మదీనా బీచ్, షేక్ జిలానీ తదితరులకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన మైనార్టీలకు చేరువ చేయాలని, వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పార్టీ ఆశయాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి దంపతులను శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. కాకినాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు కాళ్ల శ్రీనివాస్, కరప మండల టీడీపీ అధ్యక్షుడు మద్దూరి స్వామి, బీసీ సెల్ అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింగరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఉదయ శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో భారీ చేరికలు





కోటనందూరు, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా కోటనందూరులో ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ సమక్షంలో కోటనందూరు మండలం నుండి సుమారు 250 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. కోటనందూరు లో జరిగిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో మండల పార్టీ ప్రెసిడెంట్ పెదపాత్రుని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు, పొల్నాటి శేషగిరిరావు, తుని మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిని మళ్ళ మీనాక్షి, చోడిశెట్టి గణేష్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పోపూరి రాజారావు, షేక్ మీరాబాయి, అల్లంపల్లి నరసింహామూర్తి, దార్ల సూర్యచంద్ర, ఏనుగుపల్లి ప్రవీణ్ మరియు 250 కుటుంబాలకు ఎంపీ ఉదయ శ్రీనివాస్ జనసేన కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీనివాస్ మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో జనసేన పార్టీకి గొప్ప అనుభవం గల నాయకుడు మనకు ఉన్నారని, ఈయన ద్వారా జనసేన పార్టీ బలపడుతుందని, నిస్వార్థంగా పనిచేస్తున్న జన సైనికులకు యనమల కృష్ణుడు అండగా ఉంటారని, కాకినాడలో మన కార్యకర్తలకు ఏ అవసరం ఉన్న మన క్యాంపు కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలియజేస్తే పరిష్కరిస్తామని, కాకినాడ ఆసుపత్రి పని మీద వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలియజేశారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ జనసేనకు రాష్ట్రవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందని, భారత ప్రధాని మెచ్చిన నాయకుడు మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, పంచాయతీల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, కోటనందూరు మండలాన్ని జనసేన మండలం గా తీర్చిదిద్దుతామని,అందరికీ అందుబాటులో ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లు లవ రాజు, పెనుముచ్చి ప్రవీణ్, అంకారెడ్డి రాజశేషు, అడపా వీర కృష్ణ,పెనుముచ్చు నాగూర్, అల్లు రాజబాబు, నక్కా రామకృష్ణ పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి దేవి అలంకారంలో

భక్తులకు దర్శనం ఇచ్చిన కాకరాపల్లి దుర్గమ్మ



కోటనందూరు, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దసరా వేడుకలు ఘనంగా జరుగుచున్నవి. 6వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించగా వందలాది మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకములు, అలంకరణ,హారతి అనంతరము సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ రోజు పూజా కార్యక్రమంలో సుమారు రెండువేల మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనగా ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు విద్యార్థులకు నోటు పుస్తకములు పెన్సలు పెన్సిల్ పంపిణీ చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మూలా నక్షత్రం శుక్రవారం కావడంతో శ్రీ సరస్వతి దేవి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించుకున్నారని విద్యాబుద్ధులు జ్ఞానం విజ్ఞానం సకల శుభాలు ప్రసాదించే తల్లిగా శ్రీ సరస్వతీ దేవిని కొలుస్తూ భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారని తెలియజేశారు. ఇంత ఘనంగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి వేడుకలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

వేడెక్కుతున్న తుని పురపాలక ఎన్నికల ప్రచారం

తొలిరోజు 7 నామినేషన్లు దాఖలు

తుని/కోటనందూరు, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పర్వం శరవేగంగా ప్రారంభమైంది. అక్టోబర్ 16వ తేదీ శుక్రవారం నాడు వార్డు సభ్యుల స్థానాలకు గాను మొత్తం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 36 వార్డులు ఉన్న తుని పురపాలక సంఘంలో తొలిరోజున దాఖలైన నామినేషన్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా ఆరు నామినేషన్లు దాఖలు కాగా, తెలుగుదేశం పార్టీ నుంచి ఒక నామినేషన్ నమోదైంది. మరోవైపు మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి సంబంధించి తొలిరోజు ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని కమిషనర్ వర్గాలు స్పష్టం చేశాయి. సకాలంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అభ్యర్థులు నిబంధనలకు లోబడి తమ నామినేషన్లను సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

ప్రతిభ స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

ఏలేశ్వరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన ప్రభుత్వ, ప్రభుత్వ ఇతర ఆర్థికనే సహాయం లభించని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో అమెరికాలో స్థిరపడిన ఎన్నారై చెక్కపల్లి రమేష్ ట్రస్టీగా 2012-2013 సంవత్సరం నుండి ప్రతిభ స్కాలర్‌షిప్ ట్రస్ట్ ను ప్రారంభించారు. ఈ సంవత్సరం 2026నే -2027లో ఐఐటి, నీట్, జేఈఈ, మెడిసిన్ ఇంజనీరింగ్ కోర్సులలో జాయిన్ అగుటకు ఎంసెట్లో పదివేల లోపు ర్యాంకు సాధించి ఆర్థికంగా బాగా వెనకబడిన విద్యార్థులలో ఒక్కొక్కరిని ఎంపిక చేసి ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనం అందజేస్తారు. తదుపరి సంవత్సరంలో ఆ ప్రతిభ కనబరిస్తే ఆ కోర్స్ చివరి వరకు ప్రతి సంవత్సరం ఉపకార వేతనం వారికి అందజేయబడుతుంది. దరఖాస్తులు ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్ నుండి వాట్సప్ ద్వారా పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తును వరుపుల తమ్మయ్య బాబు (చిట్టిబాబు), శ్రీ గణపతి వెంకట సాయి బ్యాంకర్స్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏలేశ్వరం-533429 చిరునామాకు పంపించవలసిందిగా ట్రస్ట్ కార్యదర్శి ఎం.ఇబ్రహీంఖాన్ తెలిపారు. దరఖాస్తు పంపించవలసిన చివరి తేదీ 10- 11-2026.. ఇతర వివరములకు 9951367872,

విశ్వం వాయిస్
ఆవిరితపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్


శనివారం, 17 అక్టోబర్ 2026
www.viswamvoice.com



భక్తిశ్రద్ధలతో చండీ హోమం... భారీగా తరలివచ్చిన భక్తులు

సకల శుభాలు కలగాలని.. శాస్త్రోక్తంగా చండీ హోమం : గన్ని కృష్ణ

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి - రాజకీయలకతీతంగా హాజరైన నేతలు భక్తులు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 17, విశ్వం వాయిస్ న్యూస్ : దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ సప్తమి అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా సప్తశతి చండీ హోమం నిర్వహించారు. బ్రహ్మశ్రీ కాళీపట్నం మణికంఠ నాగేంద్ర కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనగర్ లోని గన్ని కృష్ణ నివాసం వద్ద వేదమంత్రాల నడుమ సప్తశతి చండీ హోమం ఆద్యంతం వైభవంగా జరిగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. సప్తశతి చండీ హోమం తర్వాత పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ హోమ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. గన్ని కృష్ణతోపాటు వారి కుమార్తె అన్నె స్మిత, మనువడు అన్నె శ్రీరంగ నాయకుల ప్రభు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భారీగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల సౌకర్యార్థం ఎక్కువ స్టాల్స్ ఏర్పాటు చేసి భక్తులకు అన్న సమారాధనను సజావుగా జరిగేలా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు చేసి ఆశీస్సులు అందుకున్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి, రాజమండ్రి మునిసిపల్ ఎన్నికల పరిశీలకులు దేవినేని ఉమా, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి హాజరై అమ్మవారికి పూజలు చేశారు.ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ గడిచిన 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా సంకల్ప శుద్ధితో ప్రజలు శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గన్ని కృష్ణ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా కుల, మత, రాజకీయాలకు అతీతంగా చండీ హోమం నిర్వహిస్తున్నారని అన్నారు.ఆయనకు దేవి మాత సర్వ అభీష్టాన్ని నెరవేర్చాలన్నారు.కూటమి లోక కళ్యాణం కోసం ఏర్పడిందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధిస్తుందన్నారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏటా అమ్మవారికి ప్రీతిపాత్రమైన మూలా నక్షత్రం రోజున చండీ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్,ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం,మాజీ మేయర్ పంతం రజనీ శేషసాయి,రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు రాజమహేంద్రవరం కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ టి కే విశ్వేశ్వర రెడ్డి,ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు,చలపతి గురుస్వామి,గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు,జనసేన పార్టీ రాజమండ్రి కార్పొరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్,మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్ని వాసుదేవరావు, అన్నె శ్రీరంగ నాయకుల ప్రభు,అన్నె రామకృష్ణ,చెరుకూరి రామారావు, దేవరపల్లి కృష్ణ,గంగిన నారాయణరావు,బొప్పన నాగేశ్వరరావు,కోళ్ళ అచ్యుతరామారావు,రామినీడు మురళి, రెడ్డి మణి,పెండ్యాల రామకృష్ణ,నిమ్మలపూడి గోవింద్,ఉప్పలూరి జానకిరామయ్య, నెక్కంటి రామ్మోహన్,కంటిపూడి శ్రీనివాస్,వెలుగుబంటి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పాలవలస వీరభద్రం, గొర్రెల సురేష్,మర్రి దుర్గాశ్రీనివాస్,కంటిపూడి పద్మావతి, కూరాకుల తులసి, రెడ్డి పార్వతి,గొర్రెల రమణి,కోసూరి చండీప్రియ, బొంత శ్రీహరి, బొమ్మనమైన శ్రీనివాస్,డాక్టర్ అనసూరి పద్మలత,కప్పల వెలుగు కుమారి,ఇన్నమూరి రాంబాబు,ఇసుకపల్లి శ్రీనివాస్,వాకచర్ల కృష్ణ,కిలపర్తి శ్రీనివాస్,బట్టంకి ప్రకాష్,బూర దుర్గాంజనేయరావు,గాడిరెడ్డి బాబులు, నాయకులు ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ మళ్ళ వెంకటరాజు,చవ్వాకుల రంగనాథ్,బుడ్డిగ రాధా,దాలిపర్తి వేమన,అల్లూరి శేషునారాయణ,ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ ఎం. శ్రీనివాస్(కాపు),అమ్మన్న చౌదరి, శీలం గోవింద్, పల్లి సాయి,మాలే విజయలక్ష్మి,దారా అన్నవరం,జక్కంపూడి అర్జున్,చోడిశెట్టి వెంకన్న,కడియాల రాజశేఖర్,కవులూరి వెంకటరావు, వారాది హనుమంతరావు,దమర్శింగ్, బ్రహ్మాజీ,దాసరి గురునాథం,కొయ్యాన కుమారి,యర్రమోతు ధర్మరాజు,ఆళ్ల ఆనందరావు,కేదారశెట్టి రమణ,తలారి భగవాన్,నల్లం ఆనంద్,పెనుగొండ రామకృష్ణ,దండమూడి ప్రసాద్, దొండపాటి సత్యంబాబు, జి.కొండబాబు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు,కె వి శ్రీనివాస్,సింహాద్రి సతీష్, ఆర్ ఎస్ ఆర్ బ్రదర్స్, రొక్కం సత్యనారాయణ, వానపల్లి శ్రీనివాస్, సోము, అప్పలరాజు,శనివాడ అర్జున్, నిమిషకవి వెంకటేష్,ఏడిద వెంకటేష్,పితాని కుటుంబరావు, చించినాడ తాతాజి,జామి సత్యనారాయణ, రాయి అప్పన్న,కంచిపాటి గోవింద్,ఆదిరెడ్డి సత్యనారాయణ, వారాది నాగబాబు,కొల్లి బుజ్జి,వానపల్లి శ్రీనివాస్, సిరి బాల,ఆళ్ల విఠల్,పైలా రాంబాబు, సాయిబాబా, మోత నాగలక్ష్మి,అందనాపల్లి సత్యనారాయణ, నీలం గణపతి,ఉర్లంకల లోకేష్, కొమ్మర్తి బాబ్జి, కెవిడి భాస్కర్, చంద్రశేఖరనాయుడు, గొర్స అప్పలకొండ,బొట్టా వీరబాబు ,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్పీసీకి గ్యాస్ సిలిండర్ గుర్తు

రాష్ట్రవ్యాప్తంగా ఒకే గుర్తుపై పోటీకి అవకాశం





రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో 2026లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీకి గ్యాస్ సిలిండర్ గుర్తును కేటాయించినట్లు ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాఖల ఇన్‌చార్జి పంగులూరి బుచ్చిబాబు వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పార్టీ అధినేత మేడా శ్రీనివాస్ ఈ విషయాన్ని పార్టీ శ్రేణులకు తెలియజేసినట్లు బుచ్చిబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్యాస్ సిలిండర్ గుర్తు కేటాయింపుతో రాష్ట్రవ్యాప్తంగా ఒకే గుర్తుపై పోటీ చేసే అవకాశం లభించిందని తెలిపారు.

జగన్ మళ్ళీ సీఎం కావాలి.. ప్రజలను కూటమి కష్టాల నుంచి తప్పించు తల్లీ..

దసరా ఉత్సవ పందిళ్లలో కనకదుర్గ అమ్మవారిని వేడుకున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : జగన్‌ను మళ్ళీ సీఎం చేసి కూటమి కష్టాలనుంచే ప్రజలను రక్షించు తల్లి అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ దసరా పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారిని వేడుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నగర అధ్యక్షులు బిల్లర్ చిన్న ఆధ్వర్యంలో నెలకొల్పిన దసరా శరన్నవరాత్రి ఉత్సవ పందిరిలోనూ, మాజీ కార్పొరేటర్ పెంకే సురేష్ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక స్టేడియం కొబ్బరికాయలు మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ పందిరిలోను, స్థానిక 33వ డివిజన్లో డివిజన్ ఇంచార్జ్ ముప్పన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా అమ్మవారి ఉత్సవ మూర్తిని డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో జరిగిన దసరా ఉత్సవాల్లో భక్తులకు డ్రా తీసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవం మూర్తులను దర్శనం చేసుకుంటూ జగనే మళ్లీ సీఎం కావాలని, కూటమి ప్రభుత్వం ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను నుండి ప్రజలను గట్టెక్కించాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి సూచన

రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ముద్రణ, ప్రచురణ వివరాలు తప్పనిసరి

ఎన్నికల ప్రచారానికి వినియోగించే కరపత్రాలు, పోస్టర్లు, హ్యాండ్‌బిల్లులు తదితర ముద్రిత ప్రచార సామగ్రిపై ముద్రించిన వారి పేరు, చిరునామాతో పాటు ప్రచురణకర్త పేరు, చిరునామా స్పష్టంగా ఉండాలి. ప్రచార సామగ్రిని ముద్రించే ముందు ప్రచురణకర్త నుంచి నిర్దేశిత నమూనాలో రాతపూర్వక ప్రకటన తీసుకోవాలి. ఆ ప్రకటనపై ప్రచురణకర్త సంతకంతో పాటు, ఆయనకు వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తుల ధ్రువీకరణ ఉండాలి.

ముద్రించిన ప్రతులను అధికారులకు సమర్పించాలి

ముద్రణ పూర్తయిన మూడు రోజుల్లోగా ముద్రించిన ప్రచార సామగ్రికి సంబంధించిన నాలుగు ప్రతులు, ప్రచురణకర్త ప్రకటన, ముద్రించిన ప్రతుల సంఖ్య, వసూలు చేసిన ధర వివరాలను సంబంధిత అధికారికి సమర్పించాలి. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ముద్రిత ప్రకటనల విషయంలో వర్తించే ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలి.

నిబంధనల ఉల్లంఘనపై చట్టపరమైన చర్యలు

కులం, మతం, జాతి, వర్గం, భాష ఆధారంగా ఓటర్లను ప్రభావితం చేసేలా లేదా వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్న అభ్యంతరకర ప్రచార సామగ్రి విషయంలో వర్తించే ఎన్నికల నియమాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచార సామగ్రి ముద్రణలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై వర్తించే చట్టాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత చట్టంలోని నిబంధనలు వర్తించే సందర్భాల్లో ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.2,000 వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతర చర్యలు కూడా సంబంధిత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించి, ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి సూచించారు.

కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించే సత్తా ఉందా..?

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి వైసిపి నాయకుల సవాల్ - ఎన్నికలు ఎప్పుడు జరిగినా భరత్ రామ్ నాయకత్వంలో ముందుకెళతాం..

42 మంది కార్పొరేటర్ అభ్యర్థులు రెడీగా ఉన్నారు.. - మేయర్ ఆశావహులుగా 10 మంది సిద్ధంగా ఉన్నారు..

ఎంపీగా మార్గాని భరత్ రామ్ చేసిందే తప్ప మీరేమీ చేయలేదు.. - మీకంటూ ఒక్క అభివృద్ధి పథకమైనా ఉందని చెప్పగలరా ..



రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడూ జరిగినా వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగడానికి సిద్ధంగా ఉందని, అసలు ఎన్నికలు నిర్వహించే సత్తా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి ఉందా అని వైసిపి నాయకులు నిలదీసారు. ఎన్నికలు నిర్వహించే సత్తా లేకే ఆపడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం తీరు మారడం లేదని విమర్శించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో వైసిపి మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, దాసి వెంకట్రావు మాట్లాడారు. గడచిన ఎన్నికల్లో మీకు 73 వేల మెజార్టీ వచ్చిందని మీ నాయకులు వీర్రవీగుతున్నారని, ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలు జరిగితే ఎంత మెజారిటీ వస్తుందో తేలిపోతుందన్నారు. 42 డివిజన్లకు వైసిపి తరపున కార్పొరేటర్లుగా పోటీచేసేందుకు అభ్యర్థులు రెడీగా ఉన్నారని, మేయర్ పదవి కోసం 10 మంది ఆశావహులు సిద్ధమయ్యారని తెలిపారు. అసలు కూటమి ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలో ఏం చేసిందని ఓటేయాలని, ప్రస్తుతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఖచ్చితంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడం ఖాయమన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి, చెల్లుబోయిన వేణు, శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం నాయకత్వంలో ఎన్నికల్లో వైసిపి గెలుపునకు శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తాయన్నారు. రాజమహేంద్రవరం ఎంపీగా మార్గాని భరత్ రామ్ నిధులు తెచ్చి శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపనలు చేయడమే కూడా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిందేమీ లేదని ఎద్దేవా చేసారు. ఎంపీగా మార్గాని భరత్ చేసిన అభివృద్ధికి, తెచ్చిన నిదులకు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, మీరేం చేసారో చెప్పడానికి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేసారు. మోరంపూడి ఫ్లైఓవర్, గ్లో గార్డెన్, రివర్ ఫ్రంట్, కంబాలచెరువు పార్కు అభివృద్ధి, ఫూలే-అంబేద్కర్ భవనం, క్వారీ జంక్షన్‌లో పార్లమెంట్ నమూనా ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని భరత్ రామ్ ఆధ్వర్యంలో జరిగినవేనని స్పష్టం చేసారు. అబద్ధాలు చెప్పడం.. సినిమా డైలాగులు వల్లించడమే తప్ప సొంతంగా ఒక్క అభివృద్ధి పని చేసినట్టుగా ఆయన నిరూపించుకోగలరా అని సవాల్ విసిరారు. భరత్ రామ్ నిధులతో అభివృద్ధి చేసిన ప్రాంతాల్లో 20 శిలాఫలకాలు మాయం చేసారని, మళ్లీ అక్కడ కూటమి ప్రభుత్వం శిలాఫలకాలు వేసుకున్నారని ఆరోపించారు. మీ అనుచరుడిగా ఉన్న వాసిరెడ్డి బాబీ స్వయంగా శిలాఫలకాలు పగులకొట్టడం, అపార్ట్‌మెంట్ ఓనర్లపై దాడులు చేయడం చేస్తున్నారని, దీన్ని బట్టి నగరంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. నగరంలోని అన్ని రహదారులను ఇష్టమొచ్చినట్టుగా తవ్వేస్తున్నారని, ఎక్కడా పూడ్చడం లేదని దాని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించేస్తున్నామని ఎమ్మెల్యే చెబుతున్నారని, ఆ కాలంలో మేయర్లుగా ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీగా ఎవరూ పనిచేసారో ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. దీన్ని బట్టి వాళ్లేమీ చేయలేదని ఆయనే చెబుతున్నారని ఎద్దేవా చేసారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి వైసిపి ప్రభుత్వ హయాంలోనే జగన్మోహన్ రెడ్డి 28 కోట్లు విడుదల చేసారని, పర్యాటక మంత్రి రోజా శంకుస్థాపన చేసారని తెలిపారు. ఇప్పుడు అక్కడే ఎరీనా-1, 2ని ఎమ్మెల్యే మళ్లీ శంకుస్థాపన చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కూటమి నాయకులు వేసిన ఫ్లెక్సీలు, హోర్డింగులు నగరంలో చాలా చోట్ల అలాగే ఉన్నాయని అవి కమీషనర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వాటిని వెంటనే తొలగించాలని, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కుట్రలు పన్ని ఎన్నికలు ఆపుతున్నారని, చిత్తశుద్ధి ఉంటే కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. వైసిపి అధినేత జగన్ ఎన్నికలు జరిగే స్థానాలకు ఇప్పటికే మేయర్ అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని, కూటమి ఇంకా ఒక్క చోట కూడా అభ్యర్థులు ఎవరన్నది తేల్చుకోలేకపోతోందని విమర్శించారు. వైసిపి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటుందని, ఖచ్చితంగా కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. సమావేశంలో వైసిపి నాయకులు కానుబోయిన సాగర్, తిరగటి దుర్గ, ముప్పన శ్రీను, గుడాల జాన్సన్, అనంతలక్ష్మి, సోడదాసి సుందర్ సింగ్, కొమ్మెజు దుర్గారావు, గణపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై సమీక్ష.. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు



రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ మాట్లాడుతూ, లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న గ్రామాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు లింగ సమానత్వం, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధంపై విస్తృత అవగాహన కల్పించాలని వైద్యాధికారులు, సంబంధిత సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి, వారికి చట్టంపై ఉన్న అవగాహన, వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకోవాలని, తదుపరి సమావేశానికి హాజరయ్యే సమయంలో వారి అభిప్రాయాలు, స్పందనలతో కూడిన వివరాలను తీసుకురావాలని ఆదేశించారు. స్కానింగ్‌కు ముందు లేదా అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ పిండం లింగాన్ని వెల్లడించరాదని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, పిండం లింగాన్ని వెల్లడించినా, అటువంటి చర్యలకు సహకరించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం నేర స్వభావాన్ని బట్టి జైలు శిక్ష, జరిమానాలు విధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టీ.వీ. చలపతిరావు, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వాసవి, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అదిత, డిప్యూటీ డెమో పి. సత్యవతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూలా నక్షత్రం సందర్భంగా సామూహిక సహస్ర కుంకుమార్చనలు

-సరస్వతి మాతగా భక్తులకు దర్శనం




కోరుకొండ, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : కోరుకొండ శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరనవరాత్రి మహోత్సవము భాగంగా ఆరోవరోజు అమ్మవారు సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అమ్మవారి మూలానక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సామూహిక సహస్ర కుంకుమార్చనలు పెద్ద నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భవానీలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు. కోరుకొండ, గారరాడ, శ్రీరంగపట్నం, గాదాల, బుల్లెద్దుపాలెం తదితర గ్రామాలలో అమ్మవారి ఆలయాలకు మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి సామూహిక సహస్ర కుంకుమార్చన లు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజరాజేశ్వరి ఆలయంలో సాయంత్రం పిల్లలకు సరస్వతిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వేద పండితుల మర్ల సీతారామశాస్త్రి, ఎం అనంతాచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు, భవానీలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజాసేవకు ప్రతీక ఏసీవై రెడ్డి

ఎందరో నాయకులను తీర్చిదిద్దిన మహనీయుడు.. 13వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

రాజమహేంద్రవరం, అక్టోబర్ 16, విశ్వం వాయిస్ న్యూస్ : నిస్వార్థ ప్రజాసేవ, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన స్వర్గీయ ఏసీవై రెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన 13వ వర్ధంతిని శుక్రవారం రాజమహేంద్రవరం జెండా పంజా రోడ్డులోని మద్దూరు అన్నపూర్ణయ్య పార్కులో మద్దూరు అన్నపూర్ణయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి బెజవాడ రంగారావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఏసీవై రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్, పోలి విజయలక్ష్మి మాట్లాడుతూ కనిగిరి నుంచి రాజమహేంద్రవరానికి వచ్చిన ఏసీవై రెడ్డి తన సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎంతోమంది నాయకులను తీర్చిదిద్ది, వారికి మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. 1987లో మున్సిపల్ చైర్మన్‌గా, డ్రైనేజీ బోర్డు చైర్మన్‌గా ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. కులమతాలకు అతీతంగా పేదల సంక్షేమానికి ఆయన ప్రాధాన్యమిచ్చేవారని, శుభకార్యాల్లోనూ, ఆపద సమయంలోనూ అవసరమైన వారికి అండగా నిలిచేవారని వక్తలు తెలిపారు. ప్రచారానికి దూరంగా దానధర్మాలు చేస్తూ, కష్టాల్లో ఉన్నవారికి తక్షణ సహాయం అందించేవారని చెప్పారు.



ప్రజాసేవలో నిజాయితీకి పెద్దపీట వేస్తూ లంచాలు, అక్రమాలకు వ్యతిరేకంగా నిలిచారని గుర్తుచేశారు. ప్రతి ఏటా వర్ధంతిని నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన బెజవాడ రంగారావుతో పాటు సేవా సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్, బెజవాడ రంగారావు, తాడి సూరబాబు, పోలి విజయలక్ష్మి, ఫణికుమార్, పిల్లాడ రామకృష్ణ, ఉప్పాడ కోటారెడ్డి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, చింతా షణ్ముఖరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్




రెండు మూడు సినిమాలతో కనిపించకుండా మాయం అయ్యింది..

తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పట్లో ఆమెను చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఆమె ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సునీల్ తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించగా, హీరోయిన్‌గా నటించిన సలోని కూడా తన నటనతో మెప్పించింది. ఆర్కా మీడియా వర్క్స్ బ్యానర్‌పై శోభు యార్లగడ్డ, దేవినేని ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని అందించారు. సలోని తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నటి. ధన 51 సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేశారు. ఒక ఊరిలో, చుక్కల్లో చంద్రుడు, కోకిల, బాస్ వంటి చిత్రాల్లో కనిపించారు. అలాగే రామ్ చరణ్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన మగధీర సినిమాలోనూ చిన్న పాత్రలో మెరిశారు. అయితే సలోని కెరీర్‌కు మర్యాద రామన్న సినిమా మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ చిత్రంలో ఆమె పోషించిన పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోయింది. సునీల్‌తో ఆమె జోడీ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా విజయంతో సలోనికి తెలుగులో మరింత గుర్తింపు లభించింది. మర్యాద రామన్న తర్వాత సలోని పలు తెలుగు చిత్రాల్లో నటించారు. తెలుగమ్మాయి, బాడీగార్డ్, అధినాయకుడు, రేసుగుర్రం, మీలో ఎవరు కోటీశ్వరుడు వంటి సినిమాల్లో విభిన్న పాత్రల్లో కనిపించారు. తనకు వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ నటిగా కొనసాగారు. అయితే కాలక్రమేణా ఆమె సినిమాల సంఖ్య తగ్గడంతో ప్రేక్షకులకు తెరపై కనిపించడం కూడా తగ్గిపోయింది. ప్రస్తుతం సలోని గురించి సోషల్ మీడియాలో అప్పుడప్పుడు చర్చ జరుగుతూనే ఉంటుంది. ఒకప్పుడు సినిమాల్లో చురుగ్గా కనిపించిన ఈ నటి ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఎలా ఉన్నారు? అంటూ అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. ఆమెకు సంబంధించిన ఫొటోలు, పాత సినిమా సన్నివేశాలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతుండటంతో అభిమానులు తమ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటున్నారు.



ఓటీటీని షేక్ చేస్తున్న సైన్స్ ఫిక్షన్ మూవీ..

వింత జీవిని పుట్టించి దాంతో అలాంటి పనులు



శుక్రవారం వచ్చిందంటే చాలు పదుల సంఖ్యలో విడుదలై ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఇక ఇప్పుడు ఓ సినిమా ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. ఓటీటీల్లో హారర్, రొమాంటిక్, థ్రిల్లర్ సినిమాలకు ఉండే క్రేజ్ వేరు.. నిత్యం పదుల సంఖ్యలో ట్రెండ్ అవుతుంటాయి. ఇక ఇప్పుడు ఓ సైన్స్ ఫిక్షన్ మూవీ ఓటీటీని షేక్ చేస్తుంది.. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో విభిన్న కథాంశాలతో తెరకెక్కిన సినిమాలకు ఎప్పుడూ ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. ముఖ్యంగా హారర్, సైన్స్ ఫిక్షన్, సైకలాజికల్ థ్రిల్లర్ జానర్‌లలో వచ్చే చిత్రాలు ప్రేక్షకులను కొత్త అనుభూతికి గురిచేస్తుంటాయి. ఊహించని మలుపులు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో కథ సాగితే సినిమా ఫలితం ఎలా ఉన్నా.. దాని గురించి చర్చ మాత్రం కొనసాగుతూనే ఉంటుంది. అలాంటి విభిన్నమైన కథాంశంతో తెరకెక్కిన ఓ సైన్స్ ఫిక్షన్ మూవీ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అదే స్ప్లైస్. 2009లో తెరకెక్కిన ఈ సైన్స్ ఫిక్షన్ హారర్ థ్రిల్లర్‌కు విన్సెంజో నటాలి దర్శకత్వం వహించారు. అడ్రియన్ బ్రాడీ, సారా పోలీ ప్రధాన పాత్రల్లో నటించారు. జన్యు శాస్త్ర ప్రయోగాల నేపథ్యంలో సాగే ఈ చిత్రం.. మనుషులు ప్రకృతి నియమాలను అతిక్రమిస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయనే అంశం పై ఈ సినిమా కథ సాగుతుంది. ఈ సినిమా కథ విషయానికొస్తే.. ఎల్సా, క్లైవ్ అనే ఇద్దరు ప్రతిభావంతులైన జన్యు శాస్త్రవేత్తలు ఓ బయోటెక్నాలజీ సంస్థలో పనిచేస్తుంటారు. వివిధ జీవుల డీఎన్‌ఏలను కలిపి, వైద్య పరిశోధనలకు ఉపయోగపడే కొత్త జీవులను సృష్టించడం వారి పని. ఈ ప్రయోగాల్లో కొంతవరకు విజయం సాధించిన వీరిద్దరూ.. మరో సాహసోపేతమైన అడుగు వేయాలని నిర్ణయించుకుంటారు. జంతువుల జన్యువులతో పాటు మానవ డీఎన్‌ఏను కూడా ఉపయోగించి సరికొత్త జీవిని సృష్టించాలనుకుంటారు. అయితే, ఇలాంటి ప్రయోగాలకు సంస్థ అనుమతి ఇవ్వదు. అయినప్పటికీ ఎల్సా, క్లైవ్ రహస్యంగా తమ పరిశోధనను కొనసాగిస్తారు. చివరకు వారి ప్రయోగం ద్వారా ఊహించని లక్షణాలున్న ఓ వింత జీవి జన్మిస్తుంది. దానికి 'డ్రెన్' అని పేరు పెడతారు. ప్రారంభంలో చిన్న జీవిగా కనిపించే డ్రెన్.. అనూహ్యమైన వేగంతో పెరుగుతూ, అసాధారణ సామర్థ్యాలను చూపిస్తుంది. అయితే దాని ఎదుగుదలతో పాటు సమస్యలు కూడా మొదలవుతాయి. డ్రెన్‌లోని మానవ లక్షణాలు, దాని ప్రవర్తనలో వచ్చే మార్పులు ఎల్సా, క్లైవ్‌లను ఆశ్చర్యానికి గురిచేస్తాయి. మరోవైపు, ఈ ప్రయోగంలో ఉపయోగించిన మానవ జన్యు పదార్థం వెనుక ఉన్న నిజాలు బయటపడటంతో పరిస్థితులు మరింత డేంజర్ గా మారతాయి. డ్రెన్ ఎదుగుతున్న కొద్దీ దాని స్వభావం కూడా మారుతుంది.



వచ్చేశాడ్రోయ్ విండీస్‌కు అసలైన మొగుడు..

4 ఏళ్ల తర్వాత కోహ్లీ దోస్త్ రీఎంట్రీ..!





వెస్టిండీస్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో చివరి పోరుకు ముందు టీమ్‌ఇండియాలో కీలక మార్పు చోటుచేసుకుంది. నాలుగో టీ20లో గాయపడిన అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. దీంతో శనివారం జరిగే ఐదో టీ20లో భువీ బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్ చివరి మ్యాచ్‌కు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. ఇప్పటికే 4 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఐదో టీ20కి ముందు భారత జట్టులో కీలక మార్పు జరిగింది. నాలుగో టీ20లో గాయపడిన పేసర్ అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది. అర్ష్‌దీప్ సింగ్ నాలుగో టీ20లో గాయం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. దీంతో చివరి మ్యాచ్ కోసం అతడి స్థానాన్ని భువనేశ్వర్ కుమార్‌తో భర్తీ చేయాలని సెలెక్టర్లు నిర్ణయించారు. ఇప్పటికే న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన టీ20 జట్టులో భువీకి చోటు దక్కిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భువనేశ్వర్ కుమార్‌ను ఎంపిక చేసిన బీసీసీఐ.. ఇప్పుడు అతడిని కొద్దిగా ముందుగానే టీమ్‌తో కలవనుంది. వెస్టిండీస్‌తో చివరి టీ20లో ఆడే అవకాశం లభిస్తే, న్యూజిలాండ్ సిరీస్‌కు ముందు మ్యాచ్ ప్రాక్టీస్ కూడా లభించే అవకాశం ఉంటుంది. అనుభవజ్ఞుడైన భువీకి కొత్త బంతితో స్వింగ్ చేయగల సామర్థ్యంతో పాటు డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసిన అనుభవం ఉంది. చివరి టీ20లో భారత బౌలింగ్ విభాగంలో అతడి పాత్ర కీలకంగా మారే అవకాశం ఉంది. కాగా, 2022లో భారత జట్టు తరపున టీ20 మ్యాచ్ ఆడిన భువనేశ్వర్ కుమార్.. దాదాపు 4 ఏళ్ల తర్వాత టీమిండియా తరపున ఆడనున్నట్లు తెలుస్తోంది. ఇక వెస్టిండీస్‌తో సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఎలాంటి కాంబినేషన్‌తో బరిలోకి దిగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. అర్ష్‌దీప్ స్థానంలో భువనేశ్వర్‌కు తుది జట్టులో అవకాశం దక్కుతుందా? లేక మరో బౌలింగ్ కాంబినేషన్‌తో భారత్ బరిలోకి దిగుతుందా? అన్నది మ్యాచ్‌కు ముందు స్పష్టత రానుంది.

డెబ్యూ మ్యాచ్‌లో అదరగొట్టిన నికీ ప్రసాద్..

జింబాబ్వేపై 4 వికెట్ల తేడాతో భారత్ విజయం..!



జింబాబ్వేపై 4 వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. 115 పరుగుల లక్ష్యాన్ని 26 బంతులు మిగిలుండగానే ఛేదించింది. నికీ ప్రసాద్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 35 బంతుల్లో 39 పరుగులు చేశారు. ఆమె ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు ఉన్నాయి. రాయ్‌పూర్‌లో జింబాబ్వే మహిళలతో జరిగిన తొలి టీ20లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. 115 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసి ఛేదించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. ఈ మ్యాచ్‌తో పూర్తి స్థాయి కెప్టెన్‌గా స్మృతి మంధాన కొత్త అధ్యాయాన్ని విజయంతో ప్రారంభించింది.

115 పరుగుల లక్ష్యం..

టాస్ గెలిచిన భారత కెప్టెన్ స్మృతి మంధాన తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే మహిళల జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. ఓపెనర్ కెలిస్ న్ధ్లోవు 42 పరుగులతో రాణించగా, షార్న్ మేయర్స్ 43 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. భారత బౌలర్లలో నందని శర్మ రెండు వికెట్లు పడగొట్టారు. క్రాంతి గౌడ్, శ్రీ చరణి, అరుంధతి రెడ్డి ఒక్కో వికెట్ తీశారు. ఫలితంగా జింబాబ్వే 114 పరుగులకే పరిమితమైంది.

దీప్తి శర్మ అద్భుత ఇన్నింగ్స్..

115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయే పరిస్థితి ఎదురైంది. అయితే దీప్తి శర్మ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును లక్ష్యానికి చేరువ చేశారు. ఆమె 35 బంతుల్లో 49 పరుగులు చేసి అర్ధశతకానికి ఒక్క పరుగు దూరంలో వెనుదిరిగారు. దీప్తి ఔటైన తర్వాత కూడా నికీ ప్రసాద్ బాధ్యత తీసుకున్నారు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆమె కీలక పాత్ర పోషించారు. చివర్లో భారత్ విజయానికి అవసరమైన పరుగులను పూర్తి చేసింది. భారత్ విజయంలో నికీ ప్రసాద్ బ్యాటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె 35 బంతుల్లో 39 పరుగులు చేసి జట్టు విజయానికి బాటలు వేశారు. ఆమె ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు ఉన్నాయి. చివర్లో అరుంధతి రెడ్డి 2 బంతుల్లో 2 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. చివరికి భారత్ 15.4 ఓవర్లలో 116/6 స్కోరు చేసి లక్ష్యాన్ని అందుకుంది. దీంతో జింబాబ్వేపై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

స్మృతి మంధానకు విజయారంభం..

హర్మన్‌ప్రీత్ కౌర్ తర్వాత పూర్తి స్థాయి టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన స్మృతి మంధానకు ఈ మ్యాచ్ ప్రత్యేకమైనది. తొలి మ్యాచ్‌లోనే జట్టును విజయపథంలో నడిపించడంతో ఆమె కెప్టెన్సీకి మంచి ఆరంభం లభించింది. ఇక ఈ మ్యాచ్ మరో కారణంతోనూ ప్రత్యేకంగా నిలిచింది. భారత్, జింబాబ్వే మహిళల జట్లు తొలిసారి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో తలపడ్డాయి. తొలి సమావేశంలోనే భారత్ విజయం నమోదు చేసింది.

సారా దంబానేవానాకు నివాళి..

మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్ల ఆటగాళ్లు నల్ల బ్యాడ్జీలు ధరించారు. ఇటీవల కన్నుమూసిన మాజీ జింబాబ్వే క్రికెటర్, అంతర్జాతీయ అంపైర్ సారా దంబానేవానా (ఘుతీఘష్ట్ర ఖుఎఘుఅవఖుఖు)కు నివాళిగా ఈ చర్య చేపట్టారు. ఆమె 36 ఏళ్ల వయసులో కన్నుమూశారు. మ్యాచ్‌కు ముందు ఒక నిమిషం మౌనం కూడా పాటించారు.

ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్: భారత్-జింబాబ్వే మహిళల తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లోనే టీమిండియా విజయం సాధించింది. అలాగే నికీ ప్రసాద్ తన అంతర్జాతీయ అరంగేట్రాన్ని విజయంతో గుర్తుండిపోయేలా చేసుకున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com